## పల్లెప్రగతి పనులు బాగున్నాయి....

**షాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** పల్లెప్రగతి ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు ఎంతో బాగున్నాయని ఢిల్లీ అధికారుల బృందం సభ్యులు కితాబిచ్చారు. మంగళవారం షాబాద్ మండల పరిధిలో సర్దార్‌నగర్ గ్రామాన్ని ఢిల్లీ అధికారుల బృందం సందర్శించారు. అడ్వాన్స్ ప్రొఫెషనల్ ప్రోగ్రాం ఇన్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ స్టడీ ఇన్ రూర్ ఏరియా కార్యక్రమంలో భాగంగా ఢిల్లీ నుండి 12 మంది సీనియర్ అధికారుల బృందం గ్రామాన్ని సందర్శించింది. అనంతరం పల్లెప్రగతి కార్యక్రమంలో చేపట్టిన పల్లె ప్రకృతివనం, వైకుంఠధామం, కంపోస్ట్ యార్డు, తెలంగాణ క్రీడాప్రాంగణం, హరితహారం నర్సరీ అవెన్యూ ప్లాంటేషన్ తదితర వాటిని పరిశీలించారు. గ్రామపంచాయతీ ఆవరణలో మహిళా సంఘాలలో సభ్యులుగా ఉన్న వారితో మాట్లాడి ఎస్‌హెచ్‌జీ గ్రూపుల వినియోగాన్ని అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోనే అతిపెద్ద సంతగా పేరుగాంచిన సర్దార్‌నగర్ పశువులసంతను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. గ్రామంలో జరిగే కార్యక్రమాలపై వారు సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ గ్రామంలో పల్లెప్రగతి ద్వారా చేపట్టిన పనులు ఎంతో బాగున్నాయని తెలిపారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్



వార్త

## ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో రైతులకు మద్దతు ధర

**బొంరాస్‌పేట్, నవంబరు 26, ప్రభాతవార్త:**
బొంరాస్ పేట్ మండలం తుంకిమెట్ల గ్రామంలో కొడంగల్ వ్యవసాయ అధికారి ఏడిఏ శంకర్ రాథోడ్ వరి కొనుగోలు కేంద్రంను పర్శీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వం సూచించిన విధంగా రైతులు ధాన్యం సరైన తేమ శాతం వచ్చే వరకు ఎండబెట్టి కొనుగోలు కేంద్రానికి తీసుకొని రావాలన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో మద్దతు ధర లభిస్తుందన్నారు. కొనుగోలు కేంద్రంలో మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. సన్న రకం వడ్లకు 5వందల రూపాయలు బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు.కొనుగోలు కేంద్రం లో రైతులకు ఇచ్చిన బిల్లులు, ధాన్యం నమోదు వివరాలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ ఇంచార్జ్ పుష్పలత, హరిత, ఏఈఓ శైలజ, కొనుగోలు కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ఎసిబి వలలో విద్యుత్ ఎఈఈ, లైన్‌ఇన్‌స్పెక్టర్

-రూ.15,000లు ల ంచం తీసుకుంటూ చిక్కిన అధికారి



ఏసీబీకి పట్టుబడ్డిన ఘట్‌కేసర్ ఏఈఈ బలరాంనాయక్, లైన్‌ఇన్‌స్పెక్టర్ హేమంత్‌నాయక్, మహేశ్

**ఘట్‌కేసర్, నవంబర్ 26, ప్రభాతవార్త:** కరెంట్‌తీగలను మార్చడానికి ఓవ్యక్తి నుంచి రూ.15 వేలు లంఛ ం తీసుకుంటూ మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ విద్యుత్ ఏఈఈ బలరాంనాయక్, లైన్‌ఇన్‌స్పెక్టర్ హేమంత్‌నాయక్, కాంట్రాక్ట్ సిబ్బంది మహేశ్‌నాయక్‌లు అవినీతి నిరోధకశాఖ అధికారులకు చిక్కారు. రంగారెడ్డి జిల్లా ఏసీబీ డీఎస్పీ ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో ఫిర్యాదుదారుని నుంచి లంచం డబ్బులు తీసుకుంటుండగా వలపన్ని పట్టుకున్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్‌ఎఫ్‌సీనగర్ సర్వేనంబర్ 221 లోని పుల్చెరుకుంట దగ్గర కాలనీలో ఇల్లు నిర్మించుకున్న ఓవ్యక్తి తన ఇంటికి దగ్గర ఉన్న కరెంట్ తీగలు తొలగించాలని ఘట్‌కేసర్ విద్యుత్ అధికారులను కలిసి కోరాడు. 11 కెవి విద్యుత్ లైన్‌ను పాత స్తంభం నుంచి కొత్త స్తంభం లైన్ కనెక్షన్ మార్చడంతో పాటు సైడ్ ఆర్మ్‌లను మరొక స్తంభానికి ఇన్‌స్టాల్ చేయడానికి లైన్‌క్లియరెన్స్(ఎల్‌సీ) ఇవ్వడానికి అధికారులు సదరు వ్యక్తిని రూ.15 వేలు లంచం డిమాండ్ చేశారు. లైన్ మార్చడానికి పనులు చేయకుండా డబ్బు కోసం ఇబ్బందులకు గురి చేస్తుండంతో బాధితుడు అవినీతి నిరోధకశాఖ అధికారులను ఆశ్రయించాడు. ఈమేరకు మంగళవారం ఘట్‌కేసర్ ఏఈఈ (ఆపరేషన్స్ బలరాంనాయక్ (ఏఓ-1) రూ.10 వేలు, టిజిఎస్‌పిడిసీఎల్ లైన్‌ఇన్‌స్పెక్టర్ బి.హేమ ంత్‌నాయక్ (ఏఓ-2) రూ.5 వేలు డిమాండ్‌చేసి పోచారం మున్సిపల్ ఇస్మాయిల్ ఖాన్‌గూడ సాయితేజకాలనీకి చెందిన కాంట్రాక్ట్ కార్మికుడు (మీటర్ బిల్లింగ్ చేసే) బి.మహేశ్‌నాయక్ (ఏ-3) ద్వారా రూ.15 వేలు లంఛం డబ్బులు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఘట్‌కేసర్ విద్యుత్ కార్యాలయం వెనుక స్థలంలో లంచం డబ్బులు తీసుకుంటుండగా ఏసీబీ దాడి చేసి ముగ్గురిని పట్టుకున్నది. ఏ-3 మహేశ్‌నాయక్ నుంచి రూ.15 వేలు స్వాధీనం చేసుకోగా రసాయన పరీక్షలో మహేశ్ రెండు చేతి వేళ్లు పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యాయి. ఈమేరకు ముగ్గురు నిందితులను కార్యాలయంలో ఏసీబీ అధికారులు పలు అంశాలపై ప్రశ్నించి వివరాలు సేకరించారు. ముగ్గురిని అరెస్ట్ చేసి నాంపల్లిలోని ఏసీబీ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి హాజరు పరిచినట్లు ఏసీబీ డీఎస్పీ ఆనంద్‌కుమార్ తెలిపారు. ప్రభుత్వ అధికారులు ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే 1064 (టోల్‌ఫ్రీ) నంబర్‌కు పోన్ చేయాలని చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఫిర్యాదుదారు/ బాధితుల వివరాలు రహస్యంగా ఉంచబడుతాయని పేర్కొన్నారు.

## బ్రహ్మోత్సవాల్లో ఎమ్మెల్యే మల్లారెడ్డి



బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి

**శామీర్‌పేట, నవంబరు 26, ప్రభాతవార్త:** అలియాబాద్ చౌరస్తా సమీపంలోని శ్రీరమాసహిత సత్యనారాయణస్వామి ఆలయ బ్రహ్మోత్స వాల్లో మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్.మల్లారెడ్డి దంపతులు విచ్చేసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మంగళవారం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ చౌరస్తా సమీపంలో ఉన్న శ్రీరమాసహిత సత్యనారాయణస్వామి ఆలయ బ్రహ్మోత్స వాలు మూడు రోజుల పాటు జరిగి ముగిశాయి. అభిషేకాలు, యజ్ఞహోమాలు, కలశ పూజలు, పూర్ణా హుతి, తరువాత శ్రీరమాసహిత సత్యనారాయణ స్వామి కల్యాణోత్స వం కన్నులపండుగగా జరిగింది. హంపి పీఠాధిపతి స్వరూపానందస్వామి పర్యవేక్షణలో పూజలు జరిగాయి. బ్రహ్మోత్స వాల కార్యక్రమాలలో భారీసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ ధర్మకర్త పల్లె జ్యోతి రాములుగౌడ్‌ల ఆధ్వర్యంలో బ్రహ్మోత్స వాలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే మల్లారెడ్డి దంపతులు ప్రత్యేకంగ పూజా కార్యక్రమాలలో కూర్చున్నారు. పూజల అనంతరం హంపి పీఠాధిపతి స్వరూపానందస్వామిజీ భక్తులకు ఆశీస్సులు, ఆశీర్వచనం ప్రసాదాలు అందజేశారు.

## భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు




అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

**షాబాద్, నవంబర్ 26, ప్రభాతవార్త:** బాలుర ఉన్నత పాఠశాలలో రాజ్యాంగ 75వ భారత రాజ్యాంగ దినోత్స వ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. బాలుర ఉన్నత పాఠశాలలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ప్రతి ఒక్కరు భారత రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ఉండాలని పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ఆశోక్‌రెడ్డి అన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి..



సిఎం వీడియో కాన్ఫరెన్సును వీక్షిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, ఇతర అధికారులు




మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్లు రాధికాగుప్తా, విజయేందర్‌రెడ్డి, డీఆర్‌ఓ హరిప్రియ, పలువురు అధికారులు

**వికారాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:**
ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఆన్లైన్లో నమోదు చేసి వెంటనే ఖాతాల్లో డబ్బులు పడేందుకు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అధికారు లను ఆదేశించారు. మగళవారం సిఎం రేవంత్‌రెడ్డి, పౌరసరఫరాల శాఖమంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డితో కలిసి న్యూఢిల్లీ నుండి రాష్ట్రంలోని మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, జిల్లా కలెక్టర్లు, సంబంధిత అధికారులతో ధాన్యం కొనుగోళ్లపై వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్ళను వేగవంతం చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో గన్ని సంచులు, ప్యాడి క్లీనర్స్, అందుబాటులో ఉంచుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఆన్లైన్లో నమోదు చేసి రైతులకు వెంటవెంటనే డబ్బులు పడేవిధంగా సంబంధిత జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సన్నరకం ధాన్యానికి బోనస్ డబ్బులు వెంటనే మంజూరు చేయాలని, మహబూబ్‌నగర్ రైతు సదస్సు లోపు రైతులందరికీ వారి ఖాతాల్లో ధాన్యం కొనుగోలు డబ్బులు పడేలా ఆర్థిక శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, పథకాలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై రైతులకు అందిస్తున్న సౌకర్యాల గురించి ప్రజలకు చేరే విధంగా విస్తృత ప్రచారం చేయాలన్నారు, ఈ వీడియో కాన్ఫరెన్స్లో ఆన్లైన్ ద్వారా రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంత కుమారి, పౌరసరఫరాల కమిషనర్ చౌహాన్ తదితరులు పాల్గొని ధాన్యం కొనుగోళ్లపై సూచనలు చేశారు. ఐడిఓసి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ సమావేశ హాలు నుండి వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమాహారతితో పాల్గొని వీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతిరోజు ధాన్యం కొనుగోలు కేంద్రానికి ఎంత ధాన్యం వస్తుంది, ఇంకా ఎంత ధాన్యం రావలసి ఉన్నది అనే నివేదికలు ప్రతిరోజు అందజేయాలన్నారు. జిల్లాలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గన్ని బ్యాగులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈనెల 30వ తేదీన ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించు రైతులపండుగను విజయవంతం చేయాలన్నారు. దీనిలో భాగం గా ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీ, సన్న వడ్లకు బోనస్, రైతుల సంక్షేమానికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల గురించి రైతులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని అధికారుల ు ఆదేశించారు.

### మేడ్చల్ కలెక్టరేట్‌లో...

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 26, ప్రభాతవార్త:**
రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ నుంచి కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్లు రాధికా గుప్తా, విజయేందర్‌రెడ్డిలు పాల్గొన్నారు. మంగళవారం సాయంత్రం న్యూఢిల్లీ నుంచి సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి రాష్ట్ర సిఎస్, మంత్రులు, జిల్లాల కలెక్టర్లు, పలువురు అధికారులతో వరిధాన్యం కొనుగోళ్లపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సిఎం రేవంత్‌రెడ్డి పేర్కొంటూ ధాన్యం కొనుగ్లోను వేగవంతం చేయాలని, కేంద్రాల నిర్వాహణ, ఆన్‌లైన్‌లో నమోదు, గన్నిసంచులు, ప్యాడీక్లీనర్స్, రైతుల ఖాతాలో డబ్బులు జమ, సన్నరకంకు బోనస్, రైతులకు సౌకర్యాలు, సంక్షేమ పథకాలు విషయంపై విస్తృతంగ ప్రచారం చేయాలని కలెక్టర్లకు సూచించారు. జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు, డిఆర్‌ఓ, జిల్లా సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు ప్రారంభం

**యాచారం, నవంబరు 26, ప్రభాతవార్త:** అభివృద్ధే లక్ష్యంగా అధికా రులు పనిచేయాలని ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి అన్నారు. మంగళ˘వారం యాచారం మండల పరిధిలోని అయ్యవారిగూడెం, అనుబంధ గ్రామమైన ఏనకిందితండా, చౌదర్పల్లి గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులను ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల సహకారాలతో అధికారుల సమన్వయం అభివృద్ధి పనులు నిర్వహించాలని సూచన చేశారు. అయ్యవారిగూడెం, ఎనకిందితండా గ్రామాల్లో సీసీ రోడ్డు నిర్మా ణానికి 18 లక్షలు, చౌదర్పల్లి గ్రామంలో 16 లక్షలతో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. గ్రామంలో కొంతమందికి ఇంకా రుణమాఫీ కాలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే అర్హులైన వారందరికీ రుణ మాఫీ చేయాలని మండల వ్యవసాయ అధికారి ఏవోను ఆదేశించారు. గ్రామంలో త్రాగు నీటి సమస్య ఎక్కువగా ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా అక్కడ ఉన్న అధికారులపై గ్రామస్థులకు సరిపడా త్రాగునీరు అందించలేన ప్పుడు మీరు ఉద్యోగం చేసేది ఎందుకని అధికా రులపై మండిపడ్డారు. త్రాగునీటి సరఫరాలో నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకోవా లని ఎమ్మెల్యే ఎంపీడీవోకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరేందర్ రెడ్డి, ఎంపీవో శ్రీలత,మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, బి.ఎన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ చంద్ర శేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు మూడేడ్ల వెంకట్ రెడ్డి, పోలమోని రామకృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

## గిరిజన నాయకుల ముందస్తు అరెస్ట్

**పరిగి, నవంబరు 26, ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లా, కొడంగల్‌లో లగచర్ల రైతులకు అండగా నిర్వహించ తలపెట్టిన రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీకి మద్దతుగా వెలుతున్న పలువురు గిరిజన నాయకులను పోలీసులు ముందస్తు చర్యగా అరెస్టు చేశారు.. నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగ దినోత్స వం రోజున కొడంగల్ నియోజకవర్గం, లగచర్ల, రోటిబండ తండా, గడ్డమీద తండా, ఈదులకుంట తండా, మైసమ్మ గడ్డ తండా, దుద్యాల, పోలేపల్లి, హకీంపేట్, రైతులకు అండగా నిర్వహిస్తున్నటువంటి రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీకి మద్దతుగా వెళ్తుంటే, ప్రభుత్వం పోలీసులు ద్వారా అక్రమంగా ముందస్తు అరెస్టు చేయడం రాజ్యాంగ విరుద్ధమని, ప్రభుత్వ మొండి వైఖరి నశించాలని, నాయకులు ప్రభుత్వంపై మండిపడ్డారు. రైతులపై అక్రమ కేసులు ఎత్తివేసి,విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయ లబ్ధికోసం లంబాడి రైతులను బలిచేస్తే ఊరుకునేది లేదని, ప్రభుత్వం ఫార్మా కంపెనీలపై నిర్ణయం వెనక్కి తీసుకోకపోతే లంబాడి సంఘాలు, సామాజిక ప్రజా సంఘాలు వివిధ పార్టీలను కలుపుకొని ప్రగతి భవన్ ముట్టడిపై భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు.. ఎల్.హెచ్. పి.ఎస్, బి.ఎం.పి పార్టీ జిల్లా అధ్యక్షులు పాత్లావత్ గట్ట్యా నాయక్, భారత్ ముక్తి మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవింద్ నాయక్, సేవాలాల్ సేన జిల్లా నాయకులు కొర్ర బాలకృష్ణ నాయక్, శీను నాయక్, జి.వి.ఎస్ జిల్లా నాయకులు, ఎం.రవీందర్ నాయక్, డిఎంపి దోమ మండల నాయకులు బాబు నాయక్ దోమ మండల కార్యదర్శి హరిలాల్ నాయక్‌లను ముందస్తు అరెస్ట్ చేశారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనది

### -జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త:**
ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనదని, 18 సంవ త్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటరుగా తమపేర్లు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ అన్నారు. మంగళవారం భారత రాజ్యంగ దినోత్స వం సందర్భంగా ఓటరు అవగా హన కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ఎన్నె పల్లి చౌరస్తా నుండి ఎన్టీఆర్ చౌరస్తా వరకు ఏర్పా టుచేసిన 2కె రన్‌ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, స్పెషల్ సమ్మరీ రివిజన్ 2025లో భాగంగా ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగు తుందన్నారు. ఓటుహక్కు ఆయుధం లాంటిదని, అయుధాన్ని మనచేతుల్లో తీసుకోవాలంటే తప్పని సరిగా 18 సంవత్స రాలు నిండిన ప్రతి ఒక్కరు ఓట రుగా తమపేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఓటు అనేది భారత రాజ్యాంగం కల్పించిన హక్కు అని పేర్కొన్నారు. ఇందుకు ప్రత్యేక వెబ్సైట్ ద్వారా ఎంఆర్‌ఓ, బిఎల్‌ఓల దగ్గర, ఆన్లైన్ ద్వారా ఓటు హక్కు నమోదు చేసుకోవాలన్నారు. 18 సంవత్స రాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటుహక్కు నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు. మీ ఇంటిలో, పక్క ఇంటిలో ఎవరైనా అన్నాతమ్ముళ్ళు, అక్కాచెల్లెళ్ళు ఎవరు ఉన్నా, వారికి 18 సంవ త్స రాలు నిండితే, వారి పేరును ఓటర్ జాబితాలో నమోదు చేయించాలని అన్నారు. జిల్లా ఎస్పి కె.నారాయణరెడ్డి మాట్లాడుతూ, ఓటు అమూల్య మైనదని, 18 సంవత్స రాలు నిండిన ప్రతి యువతీ యువకులు ఓటుహక్కుపై అవగాహన కలిపించు కొని తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాల న్నారు. భారత రాజ్యాంగ దినోత్స వాన్ని పురస్కరిం చుకొని జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. భారతదేశ ప్రజలమైన మేము దేశ సార్వభౌమ సామ్యవాద లౌకిక ప్రజా స్వామ్య గణతంత్ర రాజ్యముగా నెలకొల్పుటకు, పౌరులందరికీ సామాజిక, ఆర్థిక, రాజకీయ, న్యాయమును, భావము, భావప్రకటన, విశ్వాసం, ధర్మం, ఆరాధన, వీటి స్వాతంత్ర్యమును, అంతస్తు లో నూ, అవకాశంలోనూ సమానత్వాన్ని చేకూర్చు టకు, అందరిలోనూ వ్యక్తి గౌరవమును, జాతి ఐక్య తను కాపాడేందుకు అంకితభావంతో కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమములో అదనపు కలెక్టర్ సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమాహారతి, స్వీప్ నోడల్ అధికారి ఎం.ఎ.సత్తార్, డిఎస్‌పి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




2కె రన్‌లో జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

## విద్యుత్ షాక్‌తో బాలుడికి తీవ్ర గాయాలు

### ఇండ్లపై నుండి ఉన్న హైటెన్షన్ విద్యుత్తు లైన్‌తో ప్రమాదం

**ఘట్‌కేసర్ రూరల్, నవంబరు 26, ప్రభాతవార్త:** విద్యుత్తు తీగలు తగిలి ఓ బాలుడికి తీవ్రగాయాలు అయిన సంఘటన ఘట్‌కేసర్ మున్సిపల్ అంకుశాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. విద్యుత్ షాక్‌తో త్రుటిలో ప్రాణాయామం నుండి తప్పించుకున్న బాలుడు నగరంలో ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అంకుశాపూర్ గ్రామంలోని బీసీ కాలనీలో నివాసం ఉండే గుల్లం బాల్‌రాజు కుమారుడు గుల్లం వినీల్ ( 12 ) ఈ నెల 25 వ తేది సాయంత్రం తన ఇంటిపై విద్యుత్తు తీగలకు తగిలిన పతంగిదారం గుంజుతుండగా విద్యుత్తు షాక్ తగిలి రెండు చేతులకు గాయలైనాయి. విద్యుత్తు షాక్ తగిలి కిందపడిపోగా కుటుంబ సభ్యులు బాలుడ్ని చికిత్స నిమిత్తం ఘట్‌కేసర్ ప్రభుత్వ ఆస్పత్రికి అటు నుండి నగరంలోని ఉస్మానియా ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. బాలుడికి వైద్యపరీక్షలు నిర్వహించిన ఆస్పత్రి డాక్టర్లు చేతికి కట్లుకట్టి వైద్యసేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రమాదబారిన పడిన బాలుడు వినీల్ స్థానిక ప్రభుత్వ జడ్పీ పాఠశాలలో 7 వ తరగతి చదువుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

**ఇంటిపై ఉన్న 33 కెవి విద్యుత్తు తీగలతోనే ప్రమాదం:**
అంకుశాపూర్ గ్రామంలోని బిసి కాలనీలో ఇండ్లపై నుండి 33 కేవీ విద్యుత్తులైన్ తీగలున్నాయి. దీంతో భవంతిపైకి వెళ్లిన బాలుడు పతంగి దారం సేకరిస్తుండగా విద్యుత్తు షాక్ తగిలినట్లు తెలిపారు. గ్రామంలోని బీసీ కాలనీతో పాటు ఎస్సీ కాలనీ ఇండ్లపై నుండి ఉన్న హైటెన్షన్ విద్యుత్తు తీగల లైన్ తొలగించాలని ఇటు ప్రజాప్రతినిధులకు, అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా స్పందన లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు, నాయకులు స్పందించి ఇండ్లపై నుండి ఉన్న విద్యుత్‌లైన్ తొలగించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# దేవుని ఎర్రవల్లి గ్రామాన్ని చేవెళ్ల మున్సిపాలిటీలో కలపొద్దు

### -రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి గ్రామస్థుల వినతి



జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్థులు

**చేవెళ్ళ, నవంబర్ 26, ప్రభాతవార్త:** దేవుని ఎర్రవల్లి గ్రామాన్ని చేవెళ్ల మున్సిపాలిటిలో కలపవద్దని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డిని మంగళవారం గ్రామస్థులు కలెక్టరేట్‌లో కలిసి వినతిపత్రం సమర్పించారు. జాతీయ ఉపాధి హామీ పథకంపై ఆధారపడి గ్రామంలో చాలా కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయని గ్రామస్థులు కలెక్టర్‌కు విన్నవించారు. గ్రామంలో గ్రామస్థాయిలో సర్పంచ్, ఎంపిటిసిను స్వయంగా అడిగే హక్కు ప్రజలకు ఉంటుందని, అక్టోంబర్ 2న గ్రామసభ ఏర్పాటు చేసి మున్సిపాలిటీలో తమ గ్రామాన్ని కలపొద్దని, గ్రామస్థులంతా ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిందన్నారు. వ్యవసాయదారులతో వ్యవసాయాధా రిత గ్రామంగా ప్రజలు జీవనం సాగిస్తున్నారని, స్వయం పరిపాలనలో గ్రామ సర్పంచ్, ఎంపి టిసిలను ఎటువంటి సమస్య ఉన్నా అడిగే హక్కు ఉంటుందన్నారు. మున్సిపాలిటిలో కలుపకుండా తగుచర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ నారా యణరెడ్డి హామీ ఇచ్చారు.

## వ్యక్తి ఆత్మహత్య..

**పరిగి రూరల్ నవంబరు 26 ప్రభాతవార్త:** ఓ వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన పరిగి పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పరిగి మండల పరిధిలోని మాదారం సమీపంలోని ప్లైవుడ్ కంపెనీలో కూలీగా పనిచేస్తున్న మోహిత్ కుమార్ (31) తండ్రి మబ్లు ఉరి వేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. తోటి కార్మికుల సమాచారంతో సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు చేరుకుని, విచారణ మొదలుపెట్టారు. మృతుడి స్వస్థలం యుపికి చెందిన నవీన్‌నగర్ వాసిగా తెలుసుకున్నారు. వివరాలలోకి వెళితే, మోహిత్ కుమార్ ఉత్తర ప్రదేశ్ ఒక మైనర్ అమ్మాయి విషయంలో రెండు సంవత్స రాలు జైలు శిక్ష అనుభవించి బయటికి వచ్చాడని. అనంతరం కూలీగా వృత్తి నిమిత్తం పరిగి మండలంలోని మాదారం ప్లైవుడ్ కంపెనీలో చేరినప్పుడి నుండి, ఒంటరిగా ఉంటూ మద్యానికి బానిస అయ్యాడని, సోమవారం రోజు మోహిత్ కుమార్ మద్యం సేవించాడని, జీవితం పై విరక్తి చెంది, ఉరివేసు కొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పరిగి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## చారిటబుల్ ట్రస్ట్ రు.20,000 ఆర్థిక సాయం

**కల్వకుర్తి నవంబరు 26, ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలంలోని వివిధ గ్రామాల్లో ఇటీవల మరణించిన మృతుల కుటుంబాలను జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, కల్వకుర్తి మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ పరామర్శించారు. అనంతరం మృతుల కుటుంబ సభ్యు లలో మనోధైర్యాన్ని నింపి వారి కుటుంబాలకు తామున్నామనే భరోసాను కల్పించారు. తదుపరి ఒక్కో మృతుడి కుటుంబానికి 5000 రూపాయలకు చొప్పున నలుగురి మృతుల కుటుంబాలకు ట్రస్ట్ చైర్మన్ దశరథ్ నాయక్ చేతుల మీదుగా 20,000/ వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.మృతుల వివరాలు కల్వకుర్తి మండలంలోని బాబ్రీ కేశని సత్యమ్మ ఈరెడి సందీప్ రెడ్డి ఇస్లావత్ శ్రావ్య, కుటుంబసభ్యులకు అర్థికసహాయం అందజేస్తారు.ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్ మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ మాజీ డైరెక్టర్ లాయక్ అలీ నాయకులు మంగళపల్లి నరసింహ రాములు నాయక్ మహేష్ యాదగిరి రెడ్డి ఇర్షాద్ కుమార్ వకీల్ యాదయ్య శ్రీనువెంకటేష్ శేఖర్జగన్ యాదయ్య పాల్గొన్నారు.

## గుడుంబా తయారు చేస్తే చర్యలు తప్పవు

**మాడ్గుల,నవంబరు26, ప్రభాతవార్త** :తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మత్తు పదార్థాల రహిత తెలంగాణలో భాగంగా ఆమనగల్లు ఎక్సైజ్ సీఐ భద్య చౌహాన్ ఆధ్వర్యంలో విస్తృతంగా తనిఖీలు చేపట్టింది. ప్రొహిబిషన్, ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని నాటుసారా తయారీ దారులు, సరఫరా, అమ్మకం మరియు బెల్లం పానకం దారులపై జరిపినట్లు సీఐ తెలిపారు.మాడ్గుల మండలంలోని చిన్న తండాకు చెందిన ముగ్గురు నేనావత్ గుండు,నెనావత్ దస్లీ నెనావత్ సక్రు, మన్య తండాకు చెందిన ఒకరు లాలూ,దిల్ వారు ఖాన్ పల్లికి చెందిన బావాజీ ఈదయ్య పై కేసులు నమోదు చేశామని అందులో ఒకరి ని అరెస్ట్ చేయగా నలుగురు పరారీలో ఉన్నట్టు అయన తెలిపారు.అదేవిధంగా వివిధ కేసుల్లో పట్టుబడిన 16 మంది నిందితులను మాడ్గుల తహసీల్దార్ వినయ్ సాగర్ ముందు బైండోవర్ చేసినట్టుగా సీఐ తెలిపారు ఈ సంధర్బంగా
16 లీటర్ల నాటుసారా, యాభై కేజీల బెల్లం, పదికేజీలపటిక స్వాధీనం చేసుకొని,వంద కిలోలబెల్లం పానకం ధ్వంసం చేశామని తయారీకి ఉపయోగించిన మూడు బిందెలు స్వాధీనం చేసుకొని,సామాగ్రిని ధ్వంసం చేశామని సీఐ బద్యనాథ్ చౌహాన్ తెలిపారు హెడ్ కానిస్టేబుల్ శంకర్, నర్సింహ, బాబు,శ్రీనులతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## యువత మేలుకో..ఓటు నమోదు చేసుకో

**-కొడంగల్ 2కె రన్‌లో పాల్గొన్న అదనపు కలెక్టర్**

**కొడంగల్,నవంబర్ 26ప్రభాతవార్త** : ప్రత్యేక ఓటరు జాబితా సవరణ 2025లో భాగంగా జనవరి 1,2025 నాటికి 18 ఏళ్ళ వయస్సు నిండే ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్అన్నారు.ప్రత్యేక ఓటర్‌నమోదుకార్యక్రమంలో భాగంగా మంగళవారం కొడంగల్ పట్టణంలో 2కే రన్ నిర్వహించారు.పట్టణంలోని సంత బజార్ నుంచి వినాయక్ చౌరస్తా మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు.అనంతరం అక్కడే మానహరం నిర్వహించి ఓటరు నమోదుపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలతహశీల్దార్ విజయ్ కుమార్,మున్సిపల్ కమీషనర్ బలరాంనాయక్,డిటీలు అనిత, శ్రీనివాస్, ఎంఈఓరాంరెడ్డి,వివిధపాఠశాలల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు

### ఎల్‌హెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ

**కొడంగల్,నవంబర్ 26ప్రభాతవార్త** కొడంగల్ పట్టణంలో మంగళవారం లంబాడ హక్కుల పోరాట సమితి అద్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ నిర్వహించారు.దుద్యాల మండలంలోని లగచర్ల గిరిజన రైతులకు అండగా ఎల్‌హెచ్‌పిఎస్ జాతీయ అధ్యక్షులు దాస్ రాంనాయక్ అద్వర్య ంలో స్దానిక ప్రభుత్వ అతిథి గృహం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ నిర్వహించారు..లేని పక్షంలో ఎల్ వాచ్‌పిఎస్,వ ుక్తి మోర్చ,ఐఎల్‌పిఏల అద్వర్యంలో రాష్ట్ర,జాతీయ స్దాయిలో ఉద్యమాలను చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పిఎస్ మహిళా అధ్యక్షులు శాంతి బాయ్, ఓబీసీ మోర్చ ఇష్టగొప్పి సంతోష, వైహెచ్‌పిఎస్ మోహన్‌కుమార్,ధర్మ రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్‌లతో పాటు ఆయా సంఘాల నాయకులు ఫహీం, పాత్లవత్ గటియా నాయక్, గోవింద్‌నాయక్, కొర్ర పాండునాయక్,సూరా ్యనాయక్, హిరినాయక్, అరుణ్‌నాయక్, లక్ష్మణ్‌నాయక్,సాయిలుఅన్నారం పాల్గొన్నారు.

## ఎన్నికలను ఈవిఎం ద్వారానే నిర్వహించాలి

**–ఈవిఎంల వినియోగంను సమర్ధించిన సుప్రింకోర్టు**

**-చేవెళ్ల-53 అసెంబ్లీ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్అధికారి చంద్రకళ**

**చేవెళ్ళ, నవంబర్ 26, ప్రభాతవార్త** : ఎన్నికలను ఈవిఎంల ద్వారానే నిర్వహించాలని సుప్రింకోర్టు న్యాయస్దానం అదేశించిందని, ఈవిఎంల వినియోగంను కోర్టు సమర్ధించిందని చేవెళ్ల-53 అసెంబ్లీ నియోజవర్గ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి,చేవెళ్ల రెవెన్యూ డివిజన్ అదికారి చంద్రకళ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.రానున్న ఎన్నికలను చేవెళ్ల నియోజక వర్గంలో ఈవిఎంల ద్వారానే నిర్వహిస్తామన్నారు.ఈవిఎంలను రద్దు చేసి ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్ విధానంను తీసుకురావాలని ధాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన అత్యున్నత న్యాయస్దానం కొట్టివేసిందన్నారు. విదేశాల్లో బ్యాలెట్ పేపర్ విధానంను ఎన్నికలు నిర్వహిస్తున్నారని, భారత్‌లో కూడ బ్యాలెట్ పేపర్ విధానంను కొనసాగించాలని వెసిన పిటిషన్‌ను కొట్టివేశారని తెలిపారు.

## రైలు ప్రమాదంలో మహిళ మృతి

**షాద్‌నగర్, నవంబరు 26 (ప్రభాతవార్త)** : రైలు ప్రమాదంలో మహిళ మృతి చెందిన సంఘటన మంగళవారం షాద్‌నగర్ రైల్వే స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. నిజామాబాద్‌కు చెందిన ఉమ (33) అనే మహిళ నిజామాబాద్ నుండి గుంటూరు రైలులో షాద్‌నగర్‌కు బయల్దేరింది. రైలు షాద్‌నగర్‌కు చేరుకోగానే 3వ నెంబర్ ప్లాట్‌ఫామ్‌పై ఉమ రైలు దిగుతూ ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడింది. ఈ ఘటనలో తీవ్ర గాయాలపాలైన ఉమ అక్కడికక్కడే మృతిచెందింది. షాద్‌నగర్ రైల్వేస్టేషన్ మాస్టర్ మనోహర్ ఫిర్యాదు మేరకు మహబూబ్‌నగర్ రైల్వే ఎస్ఐ అక్బర్ కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

## గ్రంథాలయ, ఏఎంసీల చైర్మన్లకు చైర్‌పర్సన్ పావని అభినందన

**ఘట్‌కేసర్, నవంబరు 26, ప్రభాతవార్త:** మేడ్చల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేసిన శ్రీనివాస్‌రెడ్డికి ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహులుయాదవ్, మేడ్చల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డిల ప్రమాణ స్వీకార కార్యక్రమం మంగళవారం జరిగింది. ప్రభుత్వవిప్ డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డితో పాటు మేడ్చల్ కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేశ్‌యాదవ్, ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్‌లు హాజరై ఏఎంసీ, గ్రంథాలయచైర్మన్‌లనుశాలువా,పుష్పగుచ్ఛంతో సన్మానించి అభినందించారు.ఈకార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ చైర్‌పర్సన్ మర్రి దీపికా నర్సింహ్మారెడ్డి, ఘట్‌కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కర్రె రాజేశ్, మున్సిపల్ ప్రధానకార్యదర్శి బర్ల రాధాకృష్ణ, ఉపాధ్యక్షులు కోరుబోతు నాగరాజు, మాజీ వార్డుసభ్యులు మీసాల సుధాకర్‌రావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కార్తీకమాసం భక్తులకు అన్నప్రసాదం

**ఘట్‌కేసర్,నవంబరు 26, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌లో భక్తులకు అన్నప్రసాద వితరణ గావించారు. కార్తీక మాసం సందర్భంగా శ్రీభ్రమరాంబికా సమేత మల్లికార్జునస్వామి దేవాలయం అన్నప్రసాద వితరణ చేశారు. అన్నదాతలు ముచ్చెర్లకు చెందిన రాజ్యలక్ష్మి, సహకార సంఘండైరక్టర్‌గోపు బాల్‌రాజ్‌యాదవ్, ముద్దం ఈశ్వరయ్య యాదవ్‌ల ఆధ్వర్యంలోభక్తులకు అన్నప్రసాదం అందించారు. భక్తులు పెద్దసంఖ్యలో వచ్చిస్వామి ఆలయంలో అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయ ధర్మకర్తలు కంట్లం శంకరప్ప, శివకుమార్, ఓంప్రకాష్‌లు భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేశారు.

## మేడ్చల్ ఎఎంసి చైర్మన్‌ను సన్మానించిన

### శామీర్‌పేట మండల కాంగ్రెస్ నాయకులు

**శామీర్‌పేట, నవంబరు 26, ప్రభాతవార్త** :మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులై ప్రమాణస్వీకారం చేసిన బి.నర్సింలు యాదవ్‌ను శామీర్‌పేట మండల కాంగ్రెస్ నాయకులు కె.కృష్ణారెడ్డి పలువురు సన్మానించి అభినందనలు తెలియజేశారు. మంగళవారం శామీర్‌పేట మండల కాంగ్రెస్ నాయకులు పలువురు ఆయన ప్రమాణస్వీకారం కార్యక్రమానికి వెళ్లి చైర్మన్ నర్సింలుయాదవ్‌ను సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జె.సంతోష్, రేవంత్‌రెడ్డి, యాదగిరి, కిట్టురెడ్డి, నాగమల్లారెడ్డి, నీలంరెడ్డి, పలువురు పాల్గొని అభినందనలు తెలియజేశారు.

# పౌల్ట్రీ రైతుల మధ్య పెరుగుతున్న అగాథం

**కష్టాల కడలిలో ఉన్న పౌల్ట్రీ కోసం పోరాడిందెవరు**
**పౌల్ట్రీ రైతులకు ఇచ్చే విలువ**
**ఇదేనా అంటున్న రైతాంగం**



షాద్‌నగర్, పౌల్ట్రీ పరిశ్రమ దృశ్యం

**షాద్‌నగర్, నవంబరు 26 (ప్రభాతవార్త)** : పౌల్ట్రీ రైతులపై విధించిన పన్నులను రద్దు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా షాద్‌నగర్ నుండి ఉద్యమం పుట్టింది. గత ప్రభుత్వ హయాంలో పౌల్ట్రీలపై పన్ను రద్దు జీవోను తీసుకువచ్చిన స్థానిక పౌల్ట్రీ ఫెడరేషన్ అధ్యక్షులు పాతూరి వెంకట్‌రావుతో పాటు మరెందరో రైతులు ఉద్యమబాట పట్టారు. కానీ నేడు మెజార్టీకి పైగా ఉన్న పౌల్ట్రీ రైతాంగాన్ని కాదని నలుగురు అనామకులను చేరదీసి పౌల్ట్రీ పన్ను రద్దు విషయంలో అన్నా తామే అంటూ చెలామనీ అవుతున్నవారి పట్ల పౌల్ట్రీ రైతులు గుర్రుమంటున్నారు. ఆరేళ్ల కిందటి నుండి పౌల్ట్రీ పన్నుల రద్దుకోసం చెప్పలరిగేలా తిరుగుతూ ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి సానుకూలంగా జీవోలు తీసుకువచ్చిన వారు ఉన్నారని అలాంటి వారిని పక్కనబెట్టి నేడు ఏకపక్షంగా ప్రభుత్వ పెద్దలు వ్యవహరిస్తున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతుంది.

**అసలు కథేంటి..?**

షాద్‌నగర్ ప్రాంతంలోని పౌల్ట్రీ రైతాంగం పౌల్ట్రీలపై ప్రభుత్వ పన్ను ఉండకూడదన్న భావనతో గత ఆరేడు సంవత్సరాలుగా స్థానిక పౌల్ట్రీ నేత పాతూరి వెంకట్‌రావు నేతృత్వంలో రైతాంగం పెద్దఎత్తున ఉద్యమం చేపట్టింది. అప్పటి ప్రభుత్వంలో రాష్ట్ర మంత్రులనైన కేటీఆర్, నిరంజన్ రెడ్డి, ఈటల రాజేందర్, ఎర్రవెల్లి దయాకర్‌రావు లాంటి వారితో పలు విజ్ఞాపనలు చేసి పౌల్ట్రీ రైతులు పోరాటం చేశారు. గత ప్రభుత్వం హయాంలో నవంబర్ 1న రాష్ట్ర దినోత్సవం సందర్భంగాపౌల్ట్రీ పన్నులను రద్దుచేస్తూ మార్గనిర్దేశకాలు జారీ చేసింది. అప్పటి సీఎం కేసీఆర్ తీసుకున్న ఈ నిర్ణయంపై పౌల్ట్రీ రైతాంగం సంబరాలు చేసుకున్నారు. పట్టణప్రాంతాలకు సంబంధించి తెలంగాణ మున్సిపల్ చట్ట 2019 జీహెచ్ఎంఎస్ యాక్ట్ 1955ను అనుసరించి మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శి సురేందర్ రెడ్డి జీవోను విడుదల చేశారు. దీని వలన పౌల్ట్రీ రైతాంగానికి ఎంతో బాగు జరుగుతుందని రైతులు భావించారు. అయితే అప్పట్లో స్థానిక మున్సిపల్ కమిషనర్‌గా పనిచేసిన రామాంజుల రెడ్డి రైతులకు పన్ను బకాయిలు చెల్లించాలని కోర్టు ద్వారా నోటీసులు పంపించారు. దాదాపు ఆరుకోట్ల రూపాయల పౌల్ట్రీ పన్నుల బకాయిల గురించి ఈ తతంగం వివాదాస్పదం కావడంతో స్థానిక రైతాంగానికి న్యాయం జరగలేదు. ఆనాటి నుండి న్యాయ పోరాటంతో పాటు పౌల్ట్రీ పన్ను రద్దు కోసం పౌల్ట్రీ రైతులు అనేక శ్రమలు ఎదుర్కొంటున్నారు.

**ఇప్పుడు ఏమయ్యింది.?**

ముందొచ్చిన చెవుల కంటే వెనకొచ్చిన కొమ్ములు వాడి అన్నట్లు పౌల్ట్రీ పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న రైతులను విస్మరించి అసలు పౌల్ట్రీలు లేని వారిని వెనకేసుకొని లీడర్లుగా చెలామని చేయడంపట్ల స్థానిక పౌల్ట్రీ రైతులు విచారం వ్యక్తం చేస్తున్నారు. నేడు షాద్‌నగర్ మార్కెట్ కమిటీనూతన పాలకవర్గం ప్రమాణస్వీకారం చేస్తున్న సందర్భంగా రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ఆ కార్యక్రమానికి హాజరవుతున్నారు.

ఇందులో భాగంగా చటాన్‌పల్లి పరిధిలోని బీవీరావు నగర్‌లో మంత్రులు, ఎమ్మెల్యే పర్యటించే కార్యక్రమం ఏర్పాటు చేయడంతో నిజమైన స్థానిక పౌల్ట్రీ రైతాంగానికి సమాచారం లేకపోవడం విచారక రమని పౌల్ట్రీ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రైతుల తరపున నిలబడి ఇన్నేళ్లుగా పోరాడుతున్న వారికి కూడా సరైన సమాచారం లేకపోవడం పట్ల విస్మయం వ్యక్తమవుతుంది. మంత్రి స్థాయి వారు అదికూడా అదే సామాజిక వర్గానికి చెందిన వారి కార్యక్రమం ఏర్పాటు చేసినప్పుడు కేవలం కొంతమందిని వెనకేసుకొని వారిద్వారా కార్యక్రమాలు బీవీరావు నగర్ పౌల్ట్రీ ప్రాంతంలో చేపట్టడం రైతులను అవమాని ంచినట్టే అవుతుందనే విమర్శలు వెల్లడవుతున్నాయి. రైతాంగం సంఘటితమై పోరాడుతున్న నేపథ్యంలో నలుగురి కోసంవందలాది మంది పౌల్ట్రీ రైతాంగాన్ని విస్మరించడం పాలకులకు ధర్మం కాదని పౌల్ట్రీ రైతులు చర్చిస్తున్నారు.

ఇదిలా ఉండగా.. ఈ విషయమై మరికొందరు రైతులు స్పందిస్తూ గతంలో రైతులందరినీ సమన్వయం చేయడంలో కొందరు రాజకీయం చేశారని ఒకరు చేస్తే సంసారం.. మరొకరు చేస్తే వ్యభిచారమా అని స్పందించారు. పిలిచినా కలిసిరాని వారితో ఎంత చెప్పినా వ్యర్థమని మరికొందరు రైతులు విమర్శలకు సమాధానం చెబుతున్నారు.

## జగ్గంగూడ నుంచి టిజి మైనార్టీ కళాశాల వరకు జరిగిన స్వీప్ 2కె రన్ కార్యక్రమం




2కె రన్ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు,యువకుల దృశ్యం

**శామీర్‌పేట, నవంబరు 26, ప్రభాతవార్త** : మేడ్చల్‌జిల్లా కలెక్టర్ సూచనల మేరకు జగ్గంగూడ గ్రామపంచాయతీ నుంచి తెలంగాణ మైనార్టీ జూనియర్ కళాశాల వరకు స్వీప్ 2కె రన్ కార్యక్రమం జరిగింది. మంగళవారం మూడుచింతలపల్లి మండలంలోని జగ్గంగూడలో స్వీప్ 2కె రన్ కార్యక్రమం పెద్దఎత్తున జరిగింది. సుమారు 150మంది వరకు విద్యార్థులు, యువకులు, కళాశాల సిబ్బంది పలువురు పాల్గొన్నారు. జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో స్వీప్ 2కె రన్ కార్యక్రమం జరిగింది. ఓటర్లను చైతన్యం చేయటానికి ఓటు హక్కును వినియోగించుకోవటానికి పలు విషయాలపై అవగాహన కల్పించి ఆ తరువాత స్వీప్ 2కె రన్ కార్యక్రమాన్ని ఆ కళాశాల విద్యార్థులు, యువకులు, సిబ్బందితో ర్యాలీని పెద్ద ఎత్తున నిర్వహించారు.

### ప్రతిఒక్కరు భారత రాజ్యాంగంలోని నిబంధనలను పాటించాలి



ప్రజాపాలన-ప్రజా విజయోత్సవ కళాయాత్ర కార్యక్రమం జరిగిన దృశ్యం

**మేడ్చల్‌జిల్లాప్రతినిధి, నవంబరు 26,** ప్రభాతవార్తభారత రాజ్యాంగంలోని నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాలని, గౌరవించాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగ రాజ్యాంగాన్ని పాటిస్తామని, గౌరవిస్తామని అధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగ జరిగిన సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కృషి వల్లనే ప్రపంచంలో అతి పెద్ద భారతదేశంగ ప్రజాస్వామ్య దేశంగా నిలిచిందని అన్నారు. వ్యక్తిగత, ప్రజా జీవితాల్లోనూ రాజ్యాంగ నిబంధనలను పాటించాలన్నారు. ప్రతి పౌరుడు జీవించటానికి సమాన హక్కులను కల్పించారన్నారు. రాజ్యాంగ సూత్రాల పట్ల అందరు అవగాహన కల్గి ఉండాలన్నారు. భారత రాజ్యాంగం పట్ల విధేయత కల్గి ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ హరిప్రియ, కలెక్టరేట్ ఎఓ రాంమోహన్, జిల్లా లా ఆఫీసర్ చంద్రావతి, జిల్లా కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### కొనసాగుతున్న ప్రజాపాలన కళాయాత్ర కార్యక్రమాలు

**మేడ్చల్‌జిల్లాప్రతినిధి, నవంబరు 26, ప్రభాతవార్త** : మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో ప్రజాపాలన-ప్రజా విజయోత్సవ కళా యాత్ర కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ప్రతి రోజు తెలంగాణ సాంస్కృతిక కళాకారులు రెండు బృందాలుగా గ్రామాలకు వేరువేరుగా వెళ్లి రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ పాటల ద్వారా ప్రచారాన్ని నిర్వహించారు. మంగళవారం మేడ్చల్ జిల్లా పరిధిలోని మూడుచింతలపల్లి మండలం అనంతారం, నారాయణపూర్, లక్ష్మాపూర్ గ్రామాల్లో, ప్రధాన కూడళ్ల వద్ద గ్రామపంచాయతీల వద్ద కళాయాత్ర కార్యక్రమాన్ని వారు నిర్వహించారు. అదే విధంగ మేడ్చల్ జిల్లాలోని మేడ్చల్ మండలంలోని బండమాదారం, శ్రీరంగవరం, నూతన్‌కల్ గ్రామాల్లో కళాయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలకు సంక్షేమ పథకాల అమలుపై కళాకారులు పాటల ద్వారా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హెల్త్ మిషన్, ఆయుష్మాన్ భారత్ పల్లె దావాఖాన డాక్టర్ ప్రతిభ, గ్రామపంచాయతీల సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు



రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని నివాళులు అర్పించిన మండల దళితసేన నాయకుల దృశ్యం

**శామీర్‌పేట,నవంబరు 26, ప్రభాతవార్త** : భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని శామీర్‌పేట మండల కార్యాలయం వద్ద గల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహంకు పలువురు దళితసేన నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించి అంబేద్కర్ సేవలను పలువురు దళితసేననాయకులు ప్రశంసించారు. మంగళవారం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగ శామీర్‌పేట మండల దళితసేన నాయకులు అంబేద్కర్ విగ్రహంవద్ద రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహనీయులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని పలువురు నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దళితసేన సీనియర్ నాయకులు తుంకి మల్లేశ్, బొమ్మర్ల నాగరాజు, జిల్లా దళితసేన నాయకులు తుంకి బిక్షపతి, శామీర్‌పేట మండల దళితసేన అధ్యక్షులు వి.మురళి, ప్రధాన కార్యదర్శి నీరుడి బాలేశ్, నాయకులు కె.లింగం, దేవిడ్, బాలు,నరేశ్, శ్రీనివాస్, మధు, ప్రవీణ్, బి.రాజు, జి.రాజు, శ్రీకాంత్, రాము, భరత్ స్వామి, బి.శ్రీకాంత్, పాల్గొన్నారు.

## రంగవల్లులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్



రంగవళ్ళులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

**వికారాబాద్,నవంబరు 26, ప్రభాతవార్త:** స్వీప్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం కలెక్టరేట్ ఆవరణలో మెప్మా, గురుకుల పాఠశాల విద్యార్థులు,సెర్ప్ మహిళా సంఘాల సభ్యులచే రంగోలి కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా మహిళలు వేసిన ముగ్గులను జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ పరిశీలించి, వారిని అభినందించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్ లింగానాయక్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, స్వీప్ నోడల్ అధికారి సత్తార్, డీఆర్‌డీఓ శ్రీనివాస్, మెప్మా పిడి రవికుమార్, డీఈఓ రేణుకా దేవి, డిపిఓ జయసుధ, డీఎస్‌సీడివో మల్లేశం, ఆర్డిఓ వాసు చంద్ర లతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఈ.వి.ఎం.లు ట్యాంపరింగ్ సాధ్యం కాదు

**వికారాబాద్,నవంబర్ 26,ప్రభాతవార్త:**

ఎన్నికలలో వినియోగించే ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఈ.వి.ఎం.) ట్యాంపరింగ్ చేయబడవని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించిందని, జిల్లా ఎన్నికల అధికారి, వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. భారత ఎన్నికలలో పేపర్ బ్యాలెట్ విధానాన్ని మళ్లీ ప్రవేశపెట్టాలని కోరుతూ దాఖలైన ప్రజాహిత వ్యాజ్యాన్ని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కొట్టివేసిందని పేర్కొన్నారు. ఈ.వి.ఎం. ట్యాంపరింగ్ పై పిటిషనర్ చేసిన వాదనలను న్యాయస్థానం తిరస్కరించిందని తెలిపారు. ఎన్నికలలో ఓడిపోయినప్పుడు మాత్రమే ఈ.వి.ఎం.ల విశ్వసనీయతను ప్రశ్నించే నాయకుల అస్థిరతను ఎత్తి చూపిందని తెలిపారు.

### జిల్లా ఎస్పీ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**వికారాబాద్,నవంబర్ 26, ప్రభాతవార్త:** జాతీయరాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ కె.నారాయణరెడ్డి ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పోలీస్, డీపీఓ సిబ్బందితో బాధ్యతగల భారతపౌరులుగా చట్టాన్ని గౌరవిద్దాం. ప్రాథమిక హక్కుల్ని పొందుదాం. ప్రాథమిక బాధ్యతల్ని నిర్వర్తిద్దాం. బలమైనప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడుతూ బాధ్యతగా నడుచుకుందాం అనిఎస్పీ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ద్వారా దేశంలోని ప్రజలందరికి ప్రాథమిక హక్కులను కల్పించడంతో పాటు .ప్రజల రక్షణ, శాంతి భద్రతల పరిరక్షణ లక్ష్యాలుగా ఏర్పడిన పోలీస్ వ్యవస్థలో ఉన్న మనమంతా రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా పని చేస్తూ సమాజాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఆయన సూచించారు. రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందిస్తూ దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు మూల స్థంభంగా నిలవడమే కాక ప్రపంచ దేశాలకు మనదేశం ఆదర్శంగా నిలవడంలో భారత రాజ్యాంగం ప్రధాన భూమిక పోషిస్తుందని ఆయన చెప్పారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ యు.రవీందర్ రెడ్డి, ఏఓ జోతిర్మనీ, ఏఆర్ డీఎస్పీ వీరేష్, ఎస్బీ ఇన్స్పెక్టర్ డీవీపీ రాజు, ఆర్ఐలు అంజాత్ పాషా, దేవిడ్ పాల్గొన్నారు.

## బిజెపి కార్యాలయంలో రాజ్యాంగ దివస్

**వికారాబాద్ రూరల్,నవంబర్ 26, ప్రభాతవార్త:**

భారతీయ జనతా పార్టీ వికారాబాద్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కోకట్ మాధవరెడ్డి అధ్యక్షతన మంగళవారం రాజ్యాంగ దివస్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ కృషి రాజ్యాంగ అమలుతో భారత ప్రజల ఉన్నతమైన హక్కులను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివరాజ్, ప్రధాన కార్యదర్శులు విజయ భాస్కర్ రెడ్డి, కృష్ణ ముది రాజ్, పట్టణ పార్టీ అధ్యక్షులు నరోత్తం రెడ్డి, సీనియర్ నాయకులు కేపీ.రాజు, ధార్మిక సెల్ ఇంచార్జి, దిశా కమిటీ మెంబెర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్, నియోజకవర్గ కోఆర్డినేటర్, జిల్లా దిశా కమిటీ మెంబర్ వడ్ల నందు, న్యాయవాది మనోహర్ రావు, ధారూర్ సొసైటీ వైస్ చైర్మన్ రాజునాయక్, శివరాజ్, రాములు, ప్యాట శంకర్, మోహన్‌రెడ్డి, అమర్, యాదగిరి, రఘు, బండారి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌హెచ్‌పిఎస్ అధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ

**కొడంగల్,నవంబరు 26ప్రభాతవార్త** : కొడంగల్ పట్టణంలో మంగళవారం లంబాడ హక్కుల పోరాట సమితి అద్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ నిర్వహించారు.దుద్యాల మండలంలోని లగచర్ల గిరిజన రైతులకు అండగా ఎల్‌హెచ్‌పిఎస్ జాతీయ అధ్యక్షులు దాస్ రాంనాయక్ అద్వర్య ంలో స్దానిక ప్రభుత్వ అతిధి గృహం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ నిర్వహించారు.అనంతరం అక్కడే అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసిన అనంతరం మాట్లాడారు.రోటిబండ తండా,ఈదులకుంట తండా, పులిచెర్ల తండా,మైసమ్మ గడ్డ తండా,గడ్డమీది తండా, హకీంపేట్, పోలేపల్లి,లగచర్ల రైతులపై అక్రమంగానమోదు చేసిన కేసులను ఎత్తివేయాలని, వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.గిరిజన భూములలో ఫార్మా కంపెనీలను ఉపసంహరించుకోవాలని కోరారు.అధికార కాంగ్రేస్ ప్రతిపక్ష బీఆర్ఎస్,బీజేపీ పార్టీలు రాజకీయ లబ్ది కోసం ఎస్టీ లంబాడి రైతులను తమ స్వార్ధ రాజకీయం కోసం బలి చేస్తేచూస్తు ఉరుకునేది లేదని హెచ్చ రించారు.అరెస్టు చేసిన వారిని తక్షణమే విడుదల చేస్తు వారిపై ఎలాంటి కేసులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.లేని పక్షంలో ఎల్‌హెచ్‌పిఎస్, ముక్తిమోర్చ,ఐఎల్‌పిఏల అద్వర్యంలో రాష్ట్ర,జాతీయస్దాయిలో ఉద్యమాలను చేపడుతామని హెచ్చరించారు.కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పిఎస్ మహిళా అధ్యక్షులు శాంతిబాయ్, ఓబీసీ మోర్చ ఇష్టగొప్పి సంతోష,వైహెచ్‌పిఎస్ మోహ కుమార్,ధర్మ రాష్ట్ర అధ్యక్షులు రాజేష్‌నాయక్‌లతో పాటు ఆయా సంఘాల నాయకు లు ఫహీం,పాత్లవత్ గటియానాయక్,గోవింద్‌నాయక్,కొర్ర పాండునాయక్, సూరా ్య నాయక్, హిరినాయక్,అరుణ్‌నాయక్, లక్ష్మణ్‌నాయక్, సాయిలుఅన్నార పాల్గొన్నారు.

### సిఐటియూ అధ్వర్యంలో ఎంపిడిఓకు వినతి

**కొడంగల్,నవంబర్ 26ప్రభాతవార్త** :కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మంగళవారం సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బుస్స చంద్రయ్య అద్వర్యంలో పట్టణంలో కడా కార్యాలయం,ఎంపీడీఓకు వినతిపత్రాలు అందించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ సంకీర్ణ ప్రభుత్వం కార్మిక,ప్రజా వ్యతిరేక విధానలకు పాల్పడుతున్నదని,కార్పోరేట్ల ప్రయోజనం కోసం దేశ స్వాతంత్రాన్ని స్వాలంభననను తాకట్టు పెడుతున్నదని విమర్శించారు.లేబర్ కోడ్లను నోటిఫై చేయడం,కార్పోరేట్ పెట్టుబడుదారులు బడా వ్యాపారస్తులు ఆర్థిక వెసలుబాటు కల్పించే చర్యలను వేగవంతం చేస్తున్నదని అన్నారు.అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న 29కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మారుస్తు పార్లమెంట్‌లో ఎలాంటి చర్చ లేకుండా ఏకపక్షంగా బీజేపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడాన్ని కార్మిక వర్గానికి గుది బండలుగా మారాయన్నారు.వేతనాలు కోడి చట్టంలో కనీస వేతనాలు నిర్ణయించే మౌలిక విధానాన్ని తుంగలో తొక్కిందని పారిశ్రామిక సంబంధాల కోడు చట్టంతో సమ్మె హక్కును కాలరాస్తుందని ధ్వజమోత్తారు.ఆశ వర్కర్‌లకు కనీస వేతనాలు రూ.26వేలు అమలు చేస్తు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తు పదోన్నతులతో పాటు నాణ్యమైన దుస్తులను అందిండం,పింఛన్ సౌకర్యం కల్పిస్తు రిటైరి ్మంట్ బెనిఫిట్స్ కల్పించాలని కోరారు.నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచి చదువుకున్న వారికి ప్రమోషన్‌లు కల్పిస్తు సబ్బులు,నూనెలు,గ్లౌజెస్ అందించాలన్నారు.అలాగే హస్టల్ వర్కర్స్‌ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తు మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతన అమలు చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడంతో పాటు నెలనెల వేతనాలుఅందిస్తు సంవత్సరంలో యూనిఫాం,కాటన్ దుస్తులు అందించాలన్నారు. ఎండింగ్‌లో ఉన్న 9,10 తరగతిలో 9 నెలల గుడ్ల డబ్బులు వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు.అనంతరం కార్మికుల సమస్యలపై కొడంగల కడా కార్యాలయం.ఎంపీడీఓకు వినతిపత్రాలు అందించారు. కార్యక్రమంలో ఆశావర్కర్స్ సంఘం తాలూకా అధ్యక్షులు పద్మావతి, సుజాత,రేణుక, యాదమ్మ, ఈశ్వరమ్మల తో పాటు గ్రామపంచాయతీ వర్కర్స్ నాయకులు సుమిత్ర, సద్దాం హుస్సేన్, మొగులమ్మ,శ్రీనివాస్ రాథోడ్,ెంకటప్ప,సేవియా నాయక్ పాల్గొన్నారు.

## కుల్కచర్లలో రాజ్యాంగ దినోత్సవ సభలు

**కుల్కచర్ల, నవంబర్ 26, ప్రభాతవార్త** : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని పరిగి బ్లాక్ టు అధ్యక్షుడు కర్రె భరత్‌కుమార్ అన్నారు. మంగళవారం కుల్కచర్ల మండల కేంద్రంలో 75వ భారత రాజ్యాంగం అమలు దినోత్సవాన్ని పురస్కరించుకొని అధ్యక్షులు కర్రె భరత్ కుమార్, ప్రధాన కార్యదర్శి గుండుమల నర్సింలు అధ్యక్షతన అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగానికి విశిష్ట సేవలు అందించిన అంబేద్కర్‌ను కొనియాడుతూ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల రాష్ట్ర నాయకులు ఈ రాములు, పిఏసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, డిసిసి ఉపాధ్యక్షుడు భీమ్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ వై.రాములు, నాగని వెంకట రాములు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిఎస్.ఆంజనేయులు, జోగు వెంకటయ్య గౌడ్, మత్స్య సహకార సంఘం మండల అధ్యక్షుడు చంద్ర లింగం ముదిరాజ్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు గాదె మహిపాల్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ జానకిరామ్, రాఘవేందర్, బుచ్చిరెడ్డి, హరికృష్ణ, ఎల్లయ్య, వెంకటయ్య, కొమ్ము శ్రీనివాస్ పలువురు దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి దేవాలయానికి లక్ష రుపాయల విరాళం

**షాద్‌నగర్, నవంబరు 26 (ప్రభాతవార్త)** : ఫరూఖ్‌నగర్ మండలంలోని మొగిలిగిద్ద గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ అంజనేయస్వామి దేవాలయ అభివృద్ధి నిమిత్తం పోలెమోని చంద్రయ్య, ఆయనకుమారులు పోలెమోని రాము (ఫొటోగ్రాఫర్), వినయ్‌లు రూ.లక్ష ఒకవెయ్యి రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు వారిని అభినందించారు.

## వివక్ష లేని ఓటు హక్కు కల్పించింది భారత రాజ్యాంగమే

**తెలంగాణ అడ్వకేట్ జేఏసీ నాయకులు పులిగారి గోవర్ధన్‌రెడ్డి**

**ముషీరాబాద్, నవంబర్ 26, ప్రభాతవార్త:** నాగరిక దేశాలమని తమకు తామే కితాబిచ్చుకునే అమెరికా, బ్రిటన్ వంటి దేశాల లోని పౌరుల సైతం పొందలేని వివక్షలు లేని ఓటు హక్కును మన దేశంలో ప్రతి భారతీయ పౌరునికి కల్పించిన ఘనత భారత రాజ్యాంగానిదేనని తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి కొనియాడారు. మంగళవారం 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు అంబేద్కర్ విగ్రహం వద్ద న్యాయ వాదుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ అనిబిసెంట్ మరియు మోతీలా ల్ నెహ్రూ అధ్యక్షతన రాజ్యాంగాన్ని రచించటం జరిగిందని, స్వాతంత్ర్యానంతరం రాజ్యాంగ రచన డ్రాఫ్టింగ్ కమిటీకి బిఆర్ అంబేద్కర్ అధ్యక్షతన రచించబడ్డ రాజ్యాంగం 1949, నవంబర్ 26న ఆమోదంపొంది, 1950 జనవరి 26న ఆవిష్కరించబడిందని గుర్తు చేశారు. స్వాతంత్ర్య సమరయోధులైన నాయకులు ఏ హక్కుల కోసం బ్రిటీష్ వారితో పోరాడారో, ఆ హక్కులన్నీ రాజ్యాంగం మనకు అందించిందని తెలిపారు. దేశ పౌరులందరికీ రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కులు తెలిసినప్పటికీ వాటి అమలు, రాజ్యాంగ పరిరక్షణ బాధ్యత న్యాయవాదులు, న్యాయ వ్యవస్థపైనే ఉంటుందని అన్నారు. రాజ్యాంగ రచనలో భాగస్వా ములైన నాయకులకు, న్యాయవాదులకు నమస్సులు తెలియ చేస్తున్నామని పేర్కొన్నారు.

# అన్నప్రసాద ప్రభువే శరణమయ్యప్ప



అన్న ప్రసాదంలో జిల్లెల్ల బాల్ రెడ్డి

**నందిగామ నవంబరు 26 ప్రభాతవార్త:** అన్నం పరబ్రహ్మ స్వరూపమని, సాక్షాత్తు అయ్యప్ప సన్నిధిలో అన్నప్రసాదం చేయడం పూర్వజన్మ సుకృతంగా భావించాలని నందిగామ మాజీ సింగిల్ విండో చైర్మన్ జిల్లెల్ల రామ్ రెడ్డి స్పష్టంచేశారు. మంగళవారం నందిగామ మండలం నందిగామ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నేత, అయ్యప్ప దేవాలయ కమిటీ చైర్మన్ జిల్లెల్ల బాల్ రెడ్డి కవిత దంపతులు అయ్యప్ప దేవాలయంలో గురుస్వామి శ్రీశ్రీశ్రీ గిరీష్ నాయర్ ఆధ్వర్యంలో అయ్యప్పలకు అన్నప్రసాదం చేశారు. లోకకళ్యాణం కోసం అవతరించిన హరిహర పుత్రుడు అయ్యప్ప ఆశీస్సులతో ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని అయ్యప్పని వేడుకున్నారు. ఈ వేడుకల్లో లక్ష్మయ్య యాదవ్, బి.సుదర్శన్ గౌడ్, హరిజీవన్, దేపల్లె కుమార్ గౌడ్, రేగొండ రవీందర్ రెడ్డి, పెంటారెడ్డి, మేక్కొండ కుమార్ గౌడ్, మాదారం నరసింహులు గౌడ్, ఏకుల వెంకటయ్య, బి.జంగయ్య గౌడ్, ప్రభయ్య, లింగం, శివగల్ల సుమన్, జటావత్ లక్ష్మణ్ నాయక్, సుక్య నాయక్, వీరు నాయక్, జటావత్ శ్రీను నాయక్, తుమ్మల నరసింహులు, గడ్డల యాదగిరి, దాసరి వెంకటయ్య యాదవ్, వస్రామ్ నాయక్, కుందారం వెంకటరెడ్డి, ఆర్.రఘునందన్ రెడ్డి, ఎరుకల నరేష్, అయ్యప్ప స్వాములు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# యువ క్రీడాకారులకు చేయూత



చేగూరులో ఒకే యూనిఫామ్‌తో గ్రేజ్‌బాల్ యువ క్రీడాకారులు

**నందిగామ, నవంబరు 26, ప్రభాతవార్త:** క్రీడలను ప్రోత్సహిస్తూ.. యువ క్రీడాకారులకు యూనిఫామ్, క్రీడా సామగ్రిని సమకూరుస్తూ క్రీడా నైపుణ్యాన్ని వెలికితీస్తున్న చేగూరు యువనాయకుడు మంకాల శ్రీశైలం సేవలను గ్రామస్థులు అభినందిస్తున్నారు. మంగళవారం చేగూరు గ్రేజ్ బాల్ యువ క్రికెట్ జట్టుకు 26డ్రెస్సులను అందజేశారు. గ్రామాభివృద్ధిలో భాగంగా అటు విద్యార్థులకు, ఇటు యువ క్రీడాకారులకు చేయూత నందించడం ద్వారా పలువురికీ ఆదర్శంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ టీం సభ్యులు సోలిపేట శ్రీను, జింగ భీమేష్, అరవింద్, నర్సింగ్ రావు, భాస్కర్, హరికృష్ణ, సిద్ధు, కృష్ణ, చంటి, ప్రశాంత్, ఉదయ్, సన్నీ, తేజ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నందిగామలో గ్రామదేవతల పూజలు



నందిగామ దేవాలయంలో పూజలు చేస్తున్న దృశ్యం

**నందిగామ, నవంబరు 26, ప్రభాతవార్త:** నందిగామ మండల కేంద్రంలో మంగళవారం గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీ సాయిశివ రామాంజనేయస్వామి దేవాలయంలో వేదపండితుల మంత్రోచ్చాటనల మధ్య యజ్ఞాలు, హోమాలు, అభిషేకాలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నదానం నిర్వహించారు. ఈ వేడుకల్లో వంకాయల నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ జిల్లెల్ల వెంకటరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ జిల్లెల్ల జనార్ధన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి కొమ్ము కృష్ణ, ఏకుల వెంకటయ్య, లింగం, ప్రభయ్య, చాకలి నరసింహులు, ఎదిరే శ్రీకాంత్ గౌడ్, పెంటారెడ్డి, శివగల్లసుమన్, కోర్న నర్సింలు, జాంగారి రాములు, తుప్పుడు కిష్టయ్య, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వజనుల సంరక్షణకే రాజ్యాంగం




పూడూరు మండలం కేంద్రంలో విద్యార్థులచే 2కె రన్ నిర్వహిస్తున్న అధికారులు

**పూడూరు, నవంబరు 26, ప్రభాతవార్త:** సర్వజనుల సంరక్షణకు రాజ్యాంగం ఎంతో ఉపయోగపడుతుందని తహసీల్దార్ భరత్ అన్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మంగళవారం పూడూరు మండల కేంద్రంలో కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు మేరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు 2కె రన్ ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును కలిగి ఉండాలని సూచించారు. ప్రపంచంలోనే భారత రాజ్యాంగం అత్యున్నతమైనదని, దానిని కాపాడే బాధ్యత అందరిపై ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో పలుశాఖల అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**-వెల్స్పున్ ఫౌండేషన్ సి.ఎస్.ఆర్.హెడ్. సురేఖ**

**షాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** గ్రామీణ ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని వెల్స్పున్ ఫౌండేషన్ సి.ఎస్.ఆర్.హెడ్. సురేఖ అన్నారు. మంగళవారం షాబాద్ మండల పరిధిలోని తాళ్లపల్లి గ్రామంలో మెగా హెల్త్ క్యాంపు, వెల్స్పున్ ఫౌండేషన్, ఏబీవీ వైద్య కళాశాల ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... గ్రామీణ ప్రాంతాలలో ప్రతి ఒక్కరు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సుమారు 140మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. బిపి, షుగర్ పరీక్ష నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కీళ్ల సాధన వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్సలు మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వెల్స్పున్ ప్రాజెక్టు మేనేజర్ భద్రయ్య, వైద్య సిబ్బంది పవన్‌కుమార్, శిరీష, రమేష్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# మైనర్లు వాహనాలు నడిపితే జైలుకు పంపిస్తాం

## -రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఎసిపి బాలాజీ హెచ్చరిక

**చేవెళ్ళ, నవంబరు 26, ప్రభాతవార్త:** మైనర్‌లు వాహనాలు నడిపితే జైలుకు పంపిస్తామని, మైనర్ లకు వాహనాలు ఇవ్వకూడదని రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఎసిపి బాలాజీ అన్నారు. మంగళవారం చేవెళ్ల ట్రాఫిక్ సిఐ వెంకటేశం ఆధ్వర్యంలో చేవెళ్ల హనుమాన్ దేవాలయం నుండి శంకర్‌పల్లి రోడ్డు వరకు నంబర్ ప్లేట్ లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేంద్ర నగర్ ట్రాఫిక్ ఎసిపి బాలాజీ మాట్లాడుతూ డ్రైవింగ్‌లో ఫోన్‌లు మాట్లాడకూడదని, మైనర్‌లు వాహనాలు నడిపితే వాహన యజమానులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కారులో ప్రయాణించే వారు కచ్చితంగా సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, వాహనమును నిబంధనల మేరకు వేగం అదుపులో ఉంచుకుని నడుపాలన్నారు. రోడ్డుపై ఇష్టం వచ్చినట్లు వాహనాలను నడిపి తోటి వారికి ఇబ్బందుల కలిగించడమే కాకుండా ప్రమాదాలకు కూడా కారణం కాకూడదన్నారు. ప్రమాదాలు జరిగేందుకు బాధ్యులైన వారిని గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. వాహనదారులు ప్రతి ఒక్కరు కూడా డ్రైవింగ్ లైసెన్స్‌ను కలిగి ఉండాలన్నారు. వాహనానికి సంబంధించిన లైసెన్స్, ఇన్సూరెన్స్, ఆర్‌సిలను వెంట ఉంచుకోవాలన్నారు. మొబైల్ డ్రైవింగ్ ఆపోజిట్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్‌లపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. నంబర్ ప్లేట్‌లేని 17 వాహనాలను సీజ్ చేశారు.



నంబర్ ప్లేట్‌లేని వాహనాలను సీజ్ చేసిన రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఎసిపి బాలాజీ. ట్రాఫిక్ సిఐ వెంకటేశంలు

# జల వనరులపై రియల్ నజర్

## కట్టను తొలిచి వెంచర్ ఏర్పాటు



ధ్వంసం అయిన కుంట కట్ట

**మాడ్గుల, నవంబరు 26 ప్రభాతవార్త:** భూముల ధరలు భారీగా పెరగడంతో వ్యాపారుల కన్ను జల వనరులపై పడింది. స్థిర స్థలాలను ఆక్రమించడంతో పాటు కుంట, చెరువుల కట్టలను ధ్వంసం చేస్తున్నారు. స్థానిక అధికారులకు ఫిర్యాదు చేసిన అక్రమార్కులపై చర్యలు చేపట్టడం లేదని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

**మాయమవుతున్న ఎర్ర కుంట చెరువు...**

మాడ్గుల మండలం లోని కలకొండ శివారు లోని ఎర్రకుంట ను రియల్ ఎస్టేట్ వ్యాపారు ధ్వంసం చేసి మట్టిని వెంచర్‌లోని రోడ్లకు వాడినట్లు సమాచారం. గతంలో ఇరిగేషన్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేయడంతో అప్పటి ఏఈ చంద్రకాంత్ పోలీస్ ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదుతో సీఐ కృష్ణమోహన్ మట్టిని తోడుతున్న జెసిబిని తీసుకువచ్చి పోలీస్ స్టేషన్‌లో ఉంచి కేసు నమోదు చేసినట్టు చెప్పారు. దీంతో కొద్దిరోజుల పాటు ఆగిన రియల్ ఎస్టేట్ వ్యాపారులు మళ్లీ కట్టని ధ్వంసం చేసి మట్టిని తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు.

**రియల్టర్ బూదాహానికి ఎర్రకుంట మాయం**

భూగర్భజలాల పెంపు కోసం పాలక ప్రభుత్వాలు కోట్ల రూపాయలు ధనం వెచ్చించి సాగునీటి వనరులు నిర్మిస్తుంటే కొంతమంది సంబంధిత అధికారుల ఉదాశినత వైఖరి కారణంగా కుంటలు చెక్‌డ్యాములు రియల్టర్ ఆక్రమణతో అన్యక్రాంతమవుతున్నా పట్టించుకోకపోవడంతో తీవ్ర విమర్శలకు తావిస్తోంది. వివరాల్లోనికి వెళితే మండలంలోని కలకొండ గ్రామపంచాయతీ పరిధిలో సుమారు 30 ఎకరాలలో ఆమనగల్లు చారగొండ ప్రధాన రహదారి పక్కన రియల్టర్లు మౌంట్ క్రాఫ్ పేరిట వెంచర్ ఏర్పాటు చేశారు. ఈ వెంచర్ అనుకోని ఉన్న ఎర్రకుంట చెరువుకట్టను వెంచర్ నిర్వాహకులు పూర్తిగా ధ్వంసం చేసి వెంచర్ డెవలప్‌మెంట్ పనులు చేస్తున్నారు. ఎర్రకుంట చెరువు అలుగుకు ఇరువైపులా వెంచర్ యాజమాన్యం ఫెన్సింగ్ చేసి వెంచర్లో కలుపుకున్నారు. చెరువు అలుగుకు అతి సమీపంలో ప్లాట్లు చేసి హద్దురాళ్ళు పాతినప్పటికీ మైనర్ ఇరిగేషన్ శాఖ అధికారులు వ్యవహరిస్తున్నారు. వెంచర్ ఏర్పాటులో ఎర్రకుంట కట్ట ధ్వంసం చేసిన విషయం స్థానికులు మైనర్ ఇరిగేషన్ అధికారులకు తెలిపినప్పటికీ వారు అటువైపు తొంగిచూసిన పాపాన పోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు అదేవిధంగా ఆనుకొని ఉన్న ఈ మౌంట్ క్రాపు వెంచర్ ముఖద్వారం సర్వే నెంబర్ 230లోని ప్రభుత్వ భూమిని ఆక్రమించి ప్రహరీ గోడలు నిర్మించినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఎర్రకుంట చెరువు కట్టను పునరుద్ధరించేలా చర్యలు చేపట్టాలని అదేవిధంగా ప్రభుత్వ భూమి ఆక్రమణపై రెవిన్యూ అధికారులు స్పందించవలసిన అవసరం ఉందని కోరుతున్నారు.

# విద్యార్థులు పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలి

## -రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

**అత్తాపూర్ నవంబరు 26, ప్రభాతవార్త:** విద్యార్థులు ప్రతి ఒక్కరూ పుస్తకాలు చదవుడం అలవాటు చేసుకోవాలని పుస్తక పఠనంతో విద్యార్థులో మేధ శక్తి పెరుగుతుందని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని పద్మశాలి పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ది స్మార్ట్ లైబ్రరీ ఇనిషియేటివ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి హాజరై గ్రందాలయం దాత అథిరై రోజ్, నిర్మాన్ ఆర్గనైజేషన్ సిఇఒ మయూర్ పట్నాల్, ఎంఈఓ శంకర్, ఎమ్మార్వో రాములుతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి లైబ్రరీని ప్రారంభించారు. అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థులు, అధికారులతో కలిసి కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....చిన్న వయస్సులో అథిరై రోజ్ పుస్తకాలను పలువురు విద్యార్థులకు అందించాలనే ఆలోచన రావడం సంతోషమైనదని గుర్తు చేశారు. నేటి తరంలో ఒక పుస్తకం చదువుతున్నమంటే ఆ పుస్తకంలో ఆలోచన విధానన్ని కనుబరుస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ పుస్తకాలు చదబడం వల్ల మెరుగైన జ్ఞానాన్ని సంపాదించుకోగలుగుతామన్నారు. విద్యర్థులు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నందుకు గర్వపడాలని, ప్రైవేటుకు దీటుగా విద్యబ్యాసంలో ప్రభుత్వ విద్యార్థులుగా మనం ముందున్నమని అన్నారు. చదువు కోవాలి అని కొరిక గట్టిగా ఉంటే పోటి పడి చదవగలుగుతాం, ప్రతి ఒక్కరికి చదువే మార్గం, మంచి ఆలోచనలు మంచి లక్షణాలను విద్యార్థులు అలమర్చుకోవాలన్నారు. అథిరీ రోజ్ తన చిన్న పాటి ఆలోచనతో తను ఎదగాలి తనతో పాటు ఇతరు లు విద్యారంగంలో ఎదగాలనే ఆలోచనతో లైబ్రరీ నిర్వహించిడం బాగుందని, విద్యర్థిని విద్యార్థులు ఇలాంటి ఆలోచనతో ముందుకు రావడం వల్ల సమాజంలో మంచి గుర్తింపుతో కూడిన విద్యను అభ్యసించగలరన్నారు. పాఠశాలలో ఇప్పటి వరకు డిజిటల్ లైబ్రరీ, కంప్యూటర్లు, కనీస వసతులు, మెరుగైన ఇన్ఫ్రా స్ట్రక్చర్ మనకు అందుబాటులో ఉన్నాయి అని గుర్తు చేశారు. విద్యర్థుల ఎదుగుదలకు ముందుగా కావాల్సింది డిసిప్లేన్, ఈ యొక్క డిసిప్లేన్ ప్రతి విద్యర్థిని విద్యార్థులు అమర్చుకోవాలన్నారు. చదివే సమయంలో మీ యొక్క లక్ష్యం చేరువ కావడానికి ఎన్ని ఆటంకాలు ఎదురైన వాటిని ఎదురొకొంటూ ఉన్నత లక్ష్యానికి చేరుకోవాలన్నారు. ఇష్టపడి చదువుతే.. ఎంతటి కష్టాన్నైన మరిచిపోయి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అందుకుంటారని మరోసారి గుర్తు చేస్తు న్నానన్నారు. అనంతరం పాఠశాలలో ఉన్న డిజిటల్ క్లాస్ రూంలను, నిర్మాన్ ఫౌండేషన్ ద్వారా గతంలో అందించిన కంప్యూటర్ ల్యాబ్ ( డిజిటల్ సెంటర్) ను సందర్శించారు. అనంతరం ప్రధానోప్యాధ్యాయులు, యం.ఇఓ, పాఠశాల టీచర్లు కలెక్టర్ నారాయణ రెడ్డి, అథిరై రోజ్, నిర్మాన్ పౌండేషన్ సిఇఒ లకు శాలువాలతో సత్కరించుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్ర నగర్ ఎమ్మార్వో బొమ్మ రాములు, యం.ఇఓ, ప్రధాన ఉపాధ్యాయులు, టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

# మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త:** కోటి మంది మహిళలను కోటీశ్వర్లను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై సంవత్సర కాలం పూర్తి చేసుకుంటున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా మంగళవారం తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి నియోజకవర్గ పరిధిలో గో నూర్, మంతట్టి గ్రామాలలో సీసీ రోడ్డు, పానాది రోడ్, గ్రామ పంచాయతీ భవన పనులకు శంకుస్థాపన చేశారు. మంతటి గ్రామంలో మహిళ సమాఖ్య ద్వారా స్వయం సహాయక సంఘాలకు తోడ్పాటును ఇస్తూ దాదాపు 17 లక్షల రూపాయల విలువ గల 5 యూనిట్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళ సంఘం సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ, గత పదేళ్లుగా బిఆర్‌ఎస్ ప్రభుత్వం మహిళ సంఘాలను చిన్న చూపు చూడటం జరిగిందని, మన ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు పావులా వడ్డీ రుణాలు తిరిగి ప్రారంభించారని గుర్తు చేశారు. ఇందిరా మహిళ శక్తి ద్వారా మహిళలను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. అనంతరం మహిళ సంఘం సభ్యులకు మంజూరైన కోటి ఇరవై లక్షల వడ్డీ లేని రుణాలకు సంబంధించిన చెక్కులను సంఘం సభ్యులకు అందించి, రంగోలి పోటీలలో విజేతలుగా నిల్చిన సభ్యులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధికారులు, మహిళ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# విరబూసిన పసుపు సోయగం....



ఎర్రోనిగూడలో విరబూసిన బంతి పువ్వులు

**షాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** షాబాద్ మండల పరిధిలోని ఎర్రోనిగూడ గ్రామంలో రోడ్డు పక్కన బంతిపూల తోట పూల సోయగాలు ప్రకృతి ప్రేమికులను ఆకట్టుకుంటున్నాయి. రోడ్డు పక్కన విరబూసిన పసుపు పచ్చని బంతిపూల అందాలు ఆ దారి వెంట వెళ్లిన వారిని సంబరపరిచారానికి గుర్తు చేస్తున్నాయి. కొందరు బంతిపూల తోటలోకి వెళ్లి సెల్ఫీలు దిగి ఆనందపడుతున్నారు.

# జిల్లా అదనపు ఎస్పీ రవీందర్‌రెడ్డి బదిలీ

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త:** సాధారణ బదిలీల్లో భాగంగా జిల్లా అదనపు ఎస్పీ యు.రవీందర్‌రెడ్డి బదిలీ అయినట్లు మంగళవారం పోలీసు ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన స్థానంలో డీసీపీ వెస్ట్‌జోన్ హైదరాబాద్‌లో విధులు నిర్వహిస్తున్న టి.వి.హనుమంతరావ్ బదిలీ పై రానున్నట్లు పేర్కొన్నారు. హనుమంతరావ్ త్వరలోనే బాధ్యతలు స్వీకరించనున్నట్లు అధికారులు తెలిపారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**బొంరాస్‌పేట్, నవంబరు 26, ప్రభాతవార్త :**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బొంరాస్ పేట్ లో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం వేడుకలను మండల విద్యాధికారి హరిలాల్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ద్వారా దేశంలో ఉన్న ప్రతి పౌరునికి సమాన హక్కులను కల్పించడం జరిగిందన్నారు. పౌరులు చేయవలసిన విధులు కూడా రాజ్యాంగంలో చేర్చడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజాపాలన విజయోత్సవాలు




భారత రాజ్యాంగం గురించి విద్యార్థులకు వివరిస్తున్న ఉపాధ్యాయులు

**బొంరాస్‌పేట్, నవంబరు 26, ప్రభాతవార్త:** బొంరాస్ పేట్ మండలం చౌదర్పల్లి గ్రామం లో ప్రజా పాలన ప్రజా విజయోత్సవ,రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మంగళవారం ఉపాధి హామీ పథకం కింద మంజూరైన నర్సరీ ప ులను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథులుగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ జయకృష్ణ ,ఎంపీడీఓ వెంకన్ గౌడ్ పాల్గొన్నారు. మండల, గ్రామస్థాయి అధికారులు ప్రజాప్రతినిధులు,గ్రామస్తులు పాల్గొనడం జరిగింది. చౌదర్పల్లి గ్రామంలో 61లక్షలతో పాఠశాల అదనపు గదులు, 20లక్షలతో అంగన్వాడి భవనం,రైతులకు పశువుల షెడ్ లను ఉపాధి హామీ పథకం ప ులకు ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఏపిఒ మల్లికార్జున్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం

**షాద్‌నగర్, నవంబరు 26, ప్రభాతవార్త:** షాద్‌నగర్ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేయనుంది. బుధవారం పట్టణంలోని మార్కెట్ యార్డులో నిర్వహించే ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, మంత్రి జూపల్లి కృష్ణారావు, స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌లు హాజరుకానున్నారని ఎఎంసి నూతన చైర్ పర్సన్ ఎ.సులోచన కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్ బాబర్‌లు తెలిపారు. ఈ కార్యక్రమానికి రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

# ఇందిపార్కు సబ్‌స్టేషన్ పరిధిలో నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**హైదరాబాద్, నవంబర్ 26,ప్రభాతవార్త:**

విద్యుత్ మరమ్మతుల్లో భాగంగా మంగళవారం పలు ప్రాంతాలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సైఫాబాద్ డివిజ న్ -1 ఏడీఈ వినోద్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. 11కెవి మెయింటనెన్స్,ఎబి స్విచ్చెస్, ట్రీ కటింట్ వర్క్స్,మరమ్మతు పనుల చేపట్టనున్నట్లు తెలిపారు. ఇందిరాపార్కు సబ్‌స్టేషన్ పరిధిలోని గగన్‌మహల్ ఫీడర్ పరిధిలో లోయర్ ట్యాంక్‌బండ్ ఏరియా, గగన్‌మహల్ కాలనీ ఏరియా, బారఫ్‌బాగ్, సాదురాం ఐఆసుపత్రి ఏరియా, బాదంగల్లీ, భారత్‌గ్యాస్ గోడౌన్, దోమ ల్‌గూడ మార్కెట్ ప్రాంతాల్లో ఉదయం 10గంటల నుంచి మధ్యా హ్నం 1గంటల వరకు విద్యుత్ నిలిపివేయనున్నట్లు తెలిపారు. అలాగే మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటలవ రకు ఇందిరాపార్కు సబ్‌స్టేషన్ పరిధిలోని ఏవీ కాలేజీ ఫీడర్ పరిధిలో గల గగన్‌మహల్ ఏరియా, పోలీస్ అవుట్ పోస్టు, బాల సాయిబాబా టెంపుల్ ఏరియా, పిజెఆర్ రెసిడెన్సీ,ఏవీ కాలేజీ ఏరియా, బాదమ్‌గల్లీ, జ్యోతి మార్కెట్ ఏరియా ప్రాంతాల్లో విద్యుత్ నిలిపివేయనున్నట్లు తెలిపారు

## దీపాంకర్ పాల్‌కు సేవా రత్న అవార్డు ప్రధానం

**చార్మినార్,నవంబరు 26 ప్రభాతవార్త :** పాతబస్తీ ఘాన్సీ బజార్‌కు చెందిన తెలంగాణ బెంగాలీ సమితి అధ్యక్షులు దీపాం కర్ పాల్‌కు సేవా రత్న అవార్డు లభించింది.భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం నగరంలో జరిగిన కార్యక్ర మంలో తెలంగాణ ఇంటలెక్చుల్ ఫోరమ్ తరుపున దీపాంకర్ పాల్‌కు సేవా రత్న అవార్డును తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాల కిష్టారెడ్డి, జస్టీస్ పి.ఎస్.నారాయణ, జస్టీస్ చంద్రయ్య, తెలంగాణ ఇంటలెక్చుల్ ఫోరమ్ అధ్యక్షులు డాక్టర్.రాజ్ నారాయణ ముదిరాజ్‌లు ప్రధానం చేశారు.

## కాంట్రాక్టర్లతో మేయర్ సమావేశం

**నిజాంపేట్, నవంబర్ 26, ప్రభాతవార్త**

మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అధ్యక్షతన నిజాంపేట్ మున్సి పల్ కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ సాబేర్ అలితో కలిసి మంగళవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిజాంపేట్ మున్సి పల్ కార్పొరేషన్ ఆయా డివిజన్ల పరిధిలో పలు నిర్మాణ అభివృద్ధి పనులకు గానూ వారికి అందవలసిన బకాయిలు (పేమెంట్స్) కొరకు అధ్యక్షుడు హరినాథ్ ఆధ్వర్యంలో మేయర్, కమీషనర్‌కి వివరించడంతో వారు సానుకూలంగా స్పందించారు.

## రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం

**చార్మినార్,నవంబరు 26 ప్రభాతవార్త :**

హైదరాబాద్ పాతబస్తీ సర్కిల్ మూడు రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులుగా పురానాపూల్ గల్బవీధికి చెందిన పుస్తె శ్రీ కాంత్ నియమితులయ్యారు.పురానాపూల్‌లో మంగళవారం జరిగిన సర్కిల్ మూడు రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం సమా వేశంలో పాతనగరానికి చెందిన రేషన్ డీలర్లు పుస్తె శ్రీ కాంత్‌ను సర్కిల్ మూడు రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా కొత్త అధ్యక్షులు పుస్తె శ్రీ కాంత్ మాట్లాడుతూ రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారం కోసం అన్ని విధాల కృషి చేస్తానని తెలిపారు. త్వరలో అసోసి యేషన్ పూర్తి కార్యవర్గాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలి యజేశారు.ఈ సమావేశంలో తెలంగాణ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం కోశాధికారి పి.నాగరాజు,జై కిషన్,డీలర్లు పాల్గొన్నారు.

## ఉద్యమ స్ఫూర్తితో టిడిపి సభ్యత్వ నమోదు
### -కన్వీనర్ అండేకర్ యాదిలాల్




టిడిపి సభ్యత్వ నమోదును ప్రారంభిస్తున్న తాలూకా కన్వీనర్ యాదిలాల్

**ఆమనగల్లు, నవంబరు2, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలో టీడీపీ పోషించిన పాత్ర ఎంతో క్రియాశీలకమైనదని, పట్టణాలతోపాటు మారుమూల గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు చేపట్టిన సంస్కరణలు దోహదపడ్డాయని టిడిపి రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్, కల్వకుర్తి కన్వీనర్ అండేకర్ యాదిలాల్ అన్నారు. టిడిపి ప్రభుత్వాలు అమలు చేసిన సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు ప్రజలు గుండెల్లో చిరస్థాయిలో నిలిచిపోయాయని, తెలంగాణలో టిడిపి పూర్వ వైభవం సాధించేందుకు ఇవి దోహద పడుతాయన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో బీఆ ర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు పాలనలో పూర్తిగా విఫలం చెందడంతో ప్రజలు టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు నాయ కత్వం వైపు మొగ్గు చూపుతున్నట్లు యాదిలాల్ అన్నారు. ఆంధ్ర ప్రదేశ్‌లో లాగే తెలంగాణలో కూడా టీడీపీ పార్టీ తిరిగి పుంజుకుని పూర్వ వైభవం సంతరించుకోవడం తథ్యమని ఆయన జోస్యం చెప్పారు. ఆమనగల్లు పట్టణంలోని టిడిపీ కార్యాలయంలో మంగళవారం యాది లాల్ టిడిపీ పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. టీడీపీ సీనియర్ నాయకులు కండె సత్యం, అర్థం నర్సింహ్మా, గాజుల పద్మనాభం, ఖాదర్, ఎంగలి శ్రీధర్, కండె భాస్కర్ సమక్షంలో పలువురు అభిమానులుటిడిపి సభ్యత్వ నమోదును డిజిటల్ విభాగం ద్వారా స్వీకరించారు. ఈసందర్భంగా యాదిలాల్ మాట్లాడుతూ పార్టీ శ్రేణులు క్షేత్ర స్థాయిలో ఉద్యమ స్ఫూర్తితో టిడిపిసభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజలను చైతన్యవంతం చేయాలని పిలుపునిచ్చారు. మారుమూల గ్రామాలలో కూడా టిడిపి సభ్యత్వ నమోదును చురుకుగా చేపట్టాలని సూచించారు. టిడిపీ సభ్యత్వం స్వీకరించిన ప్రతిఒక్కరికీ భీమా సౌకర్యం కల్గి ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎన్‌టీ పంచాక్షరి, సురమల్ల సత్తయ్య, వెంకటేశ్, శీలం వెంకటయ్య, వజ్ర లింగం, సింహ్మయ్య, కాలే శివ, జంగయ్యగౌడ్, పూనం వెంకటేశ్, అనిల్ తదితరులు ఉన్నారు.

## రైతు కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



ఆమనగల్లులో నిరసన కార్యక్రమం చేపడుతున్న ప్రజాసంఘాల నేతలు

**ఆమనగల్లు, నవంబర్26, ప్రభాతవార్త:** దేశంలో రైతు, కార్మికులు ఎదుర్కుంటున్న సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని రైతు సంఘం జిల్లా నాయకులు, సీఐటీయూ ఏరియా కన్వీనర్ కానుగుల వెంకటయ్య అన్నారు.కార్మికుల పట్ల చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వాలు వెంటనే సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. రైతు సంఘం, సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘాల జాతీయ కమిటీ పిలుపు మేరకు మంగళ వారం స్థానిక వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆమనగల్లు పట్టణ లోని రాజీవ్ చౌరస్థాలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. రైతుసంఘం జిల్లా నాయకుడు కానుగుల వెంకటయ్య, కేయూపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నయ్య, డిఐఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పిప్పళ్ళ శివ కుమార్‌లు ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈసందర్భంగా రోడ్డుపై బైఠాయించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. స్వామినాథన్ కమిటీ సిఫారసు చేసిన ఏఒక్కటీ కేంద్రం అమలు చేయడంలేదని విమర్శించారు. ఉపాధి హామీ పథకానికీ నిధులకోత విధించి రైతు కూలీలకు తీరని అన్యాయం చేస్తుందని మండిపడ్డారు. ఉపాధి హామి పనులను కనీసం 200 రోజులకు పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు కురుమయ్య, పోచయ్య, శంకర్, పవన్, సురేందర్, జహంగీర్, హంశమ్మ, రాములు, యాదమ్మ తదితరులు ఉన్నారు.

## 119 మందికి కంటి శుక్లాల ఆపరేషన్లు



ఆమనగల్లులో జరిగిన కంటి శక్లాల ఆపరేషను

**ఆమనగల్లు, నవంబర్26, ప్రభాతవార్త:** ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉచిత కంటి పరీక్షా శిబిరంలో మంగళవారం నాటికి విజయవంతంగా 119 మందికి కంటి శుక్లాల ఆపరేషన్లు నిర్వహించినట్లు నిర్వహకులు తెలిపారు. నవంబర్ 19 నుండి వారం రోజుల పాటు నిర్వహించిన కంటీ పరీక్షలకు విశేష స్పందన లభించిందని, దాదాపు 5వేల మంది తరలివచ్చి అధునాతమైన పరికరాలతో కంటి పరీక్షలను లబ్ధి పొందారని వివరించారు. ఐక్యతఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, తెలంగాణ టాస్క్ సీఓఓ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి వారం రోజుల పాటు ఉచిత మెగా కంటి పరీక్ష శిబిరం ఏర్పాటు చేసిన విషయం పాఠకులకు తెలిసిందే. నేత్ర పరీక్షలు పొందిన దానిలో 160 మందికి కంటి శుక్లాల సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి ఆపరేషన్లు చేపడు తున్నట్లు వారు వివరించారు. కాగా శిబిరానికి హాజరై అవసరమైన 3వేల మందికి కంటి అద్దాలను కూడా అందజేసినట్లు వారు పేర్కొన్నారు. ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి పరీక్ష శిబిరం పేదల పాలిట వరంలా మారిందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్య కమంలో ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు, నరేందర్‌గౌడ్, శ్రీని వాస్‌రెడ్డి, చంద్రశేఖర్, శ్రీను, కొండల్‌రెడ్డి, అభినవ్‌రెడ్డి, మల్లయ్య, రమేశ్ నాయక్, శేఖర్, యాదయ్య, రఘు, శ్రీపతి, మహేశ్, భాస్కర్, కళ్యాణ్‌తోపాటు పలువురులు పాల్గొన్నారు.

### కొలువుదీరనున్న మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం

**షాద్‌నగర్, నవంబరు 26 (ప్రభాతవార్త)** : షాద్‌నగర్ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గంప్రమాణస్వీకారంచేయనుంది.బుధవారం పట్టణంలోని మార్కెట్ యార్డులో నిర్వహించే ఈ ప్రమాణ స్వీకా రోత్సవానికి వ్యవసా య శాఖమంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, మంత్రి జూపల్లి కృష్ణారావు, స్థానికఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌లు హాజరుకానున్నారని ఏఎంసీ నూతన చైర్ పర్సన్ ఎ.సులోచన కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్ బాబర్‌లు తెలిపారు. రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయ కులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

# రాజ్యాంగ నిర్మాణంలో డా.అంబేద్కర్ పాత్ర మరువలేనిది

### టిపిసిసి సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్ గౌడ్



బీచ్యా నాయక్ అధ్వర్యంలో ప్రతిజ్ఞలతో నివాళులర్పిస్తున్న నాయకులు

**కడ్తాల్ నవంబరు 26, ప్రభాత వార్త:** భారత రాజ్యాంగ పరిషత్తు ద్వారా మన భారత రాజ్యాంగం ఆమోదింపబడి 75 ఏళ్ళు పూర్తైన సందర్భంగా భారత రాజ్యాంగ దినోత్సవాని పురస్కరించుకొని కడ్తాల్ మండల కేంద్రంలో మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బీచ్యా నాయక్ అధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ప్రతిజ్ఞలతో నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశాభివృద్ధిలో రాజ్యాంగమే కీలకపాత్ర పోషించి ందని, భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన మన భారత రాజ్యాం ం ప్రపంచ దేశాలకు అదర్శమని అన్నారు. భారత ప్రజల ఆకాంక్షలకు ప్రతీకగా రాజ్యాంగం నిలిచిందన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులతో పాటు, విధులనుకూడా అనుసరిస్తూ జీవించడం ప్రతిఒక్కరూ బాధ్యతగా భావించా లని అన్నారు. భారత రాజ్యాంగం దేశప్రజల గౌరవానికి, భారత ఐక్యతక ు హామీలు ఇచ్చిందన్నారు. రాజ్యాంగంపై అవగాహన పెంపొంది ంచు కోవాల్సి న ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. భారత దేశానికి రాజ్యాం గము ఆమోదం ద్వారా దేశ ప్రజలకు రాజకీయ, పరిపాలన పరంగా అనేక హక్కు లు కల్పించబడ్డాయని అన్నారు. స్వాతంత్ర్యానికి పూర్వం దేశ ప్రజలకు వలస పాలకుల, రాజరికపు పాలకుల పాలనలో కేవలం పాలకులు చెప్పిందే అమలు అయ్యేదని అన్నారు. భారతరాజ్యాంగము ఆమోదం ద్వారా దేశంలోని కోట్లాది మంది ప్రజలకు విద్య, వైద్య సదుపాయాలు హక్కుగా పొందే అవకాశాలతో పాటు అనేక పరిపాలన, రాజకీయ, సామాజిక, ఆర్థిక హక్కులు ప్రజలకు భారత రాజ్యాంగము ఆమోదం ద్వారా దేశ ప్రజలకు కల్పించారన్నారు. భారత రాజ్యాంగ నిర్మాణంలోడా.బిఆర్.అంబేద్కర్ పాత్ర మరువ లేనిదని అన్నారు. మనదేశం గొప్పప్రజాస్వామ్య దేశంగా అవతరి ంచాడనికి ప్రధాన కారణం అంబేద్కర్ గారని అన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతీ ఒక్కరూ కాపాడుకోవాలని అన్నారు. దేశంలో రాజ్యాంగాన్ని పరిరక్షించేది ఒక్క కాంగ్రెస్ పార్టీనేఅని అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారి సారథ్యంలో పెదబడుగుబలహీన వర్గాల ప్రజ సంక్షేమపాలన నడుస్తుందని అన్నారు కార్యక్రమంలో, డిసిసిఅధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, డిసిసిప్రధాన కార్యదర్శి బిఖ్యానాయక్,బ్లాక్‌కాంగ్రెస్‌అధ్యక్షులుయాట నర్సింహ, అమనగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్‌రెడ్డి, సేవాదళ మండల అధ్యక్షులు లక్ష్మయ్య, గిరిజనసేవా సంఘం అధ్యక్షుడు హన్మనాయక్, బిసి సెల్ మండల అధ్యక్షుడు యాదయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పోతుగంటి అశోక్, టౌన్ వర్కింగ్ అధ్యక్షులు రాం చందర్ నాయక్, మార్కెట్ కమిటీ డైరక్టర్ నరేష్‌నాయక్, యువజన సంఘాల నాయకులు ఎర్రోళ్ల రాఘు వేందర్, నాయకులు జాంగీర్‌అలి, మలే మల్లేష్, రామచంద్రయ్య,లక్ష్మణ్ నాయక్,బి క్షపతి, క్యామరాజేష్, షబ్బుద్దీన్, పర్వతాల్, సత్యనారాయణ, జంగయ్య,ప్రభు, ఇమ్రాన్‌బాబా, రాజేందర్‌గౌడ్, మహేష్ ,శ్రీను, శివలున్నారు.

# వ్యవసాయానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత: మహేందర్‌రెడ్డి

### మేడ్చల్ మార్కెట్ కమిటి చైర్మన్, జిల్లా గ్రంథాలయ చైర్మప్ ప్రమాణస్వీకారోత్సవం



మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ప్రమాణం చేస్తున్న నర్సింహ్లు యాదవ్, డైరెక్టర్లు

**మేడ్చల్,నవంబరు 26. ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత కల్పించి, రైతులను ఆదుకున్నదని తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ మట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. మేడ్చల్ మండల పరిధిలోని కండ్లకోయలో గల నిమ్మల గార్డెన్‌లో మేడ్చల్ మార్కెట్ కమిటి చైర్మన్ నర్సింహ్లు యాదవ్‌తో పాటు పాలకవర్గ సభ్యుల పదవీ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బాధ్యతల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజైన ఆయన ముందుగా మేడ్చల్ మార్కెట్ కమిటి నూతన భవణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని అన్ని విదాల అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి విశేష కృషి చేస్తున్నారని అన్నారు. అదే విదంగా అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారని చెప్పారు. రైతుల అభ్యున్నతి కోసం మార్కెట్ కమిటి పాలకవర్గం కృషి చేయాలని అన్నారు. అదే విదంగా గ్రంథాలయాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, పాఠకులు వచ్చే విదంగా గ్రంథాలయ పాలకవర్గం కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్, రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్, రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ శోభారాణి, రాష్ట్ర నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్, పార్టీ గుండ్లపోచంపల్లి మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్, నాయకులు హనుమంత్‌రెడ్డి, భూపతిరెడ్డి, సరితా వెంకటేష్, వేణుగోపాల్‌రెడ్డి, మేయర్లు, కార్పోరేటర్లు, చైర్మన్‌లు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ప్రజా, దళిత సంఘాల నాయకులు

**షాద్‌నగర్, నవంబరు 26 (ప్రభాతవార్త) :** ప్రజాస్వామ్య దేశం కోసం దేశంలోని పౌరుల హక్కులు, విధులను రాజ్యాంగం నిర్ణయిస్తుందని, ఇది ప్రభుత్వంలోని వివిధ హక్కులు, విధులను కూడా నిర్వచిస్తుందని, రాజ్యాంగం అనేది ఏ దేశంలోనైనా పాలనా వ్యవస్థ కోసం రూపొందించిన పత్రమని ప్రజాస్వామ్యానికి హక్కులే పునాదులని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి, సామాజికవేత్త, కార్మిక నేత పినపాక ప్రభాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్ గౌడ్, దళిత సామాజిక నాయకుడు కావలి జగన్‌లు అన్నారు. మంగళవారం షాద్‌నగర్ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత యువ నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు జాంగారి రవి నేతృత్వంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ ఆవశ్యకతనుగ్రహించి, భారతదేశం కూడా స్వాతంత్ర్యం తర్వాత రాజ్యాంగాన్ని ఆమోదించిందన్నారు. రాజ్యాంగాన్ని రూపొందించడానికి అనేక దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి, వారి నుండి మంచి నియమాలు, చట్టాలను సంగ్రహించి భారత రాజ్యాంగాన్ని రూపొందించారని అన్నారు. సామాజిక అసమానతలను తొలగించడానికి భారత రాజ్యాంగాన్ని రూపొందించారని అన్నారు.రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి – పికపాక ప్రభాకర్ ప్రమాదంలో ఉన్న భారత రాజ్యాంగాన్ని ప్రజలు రక్షించుకోవాల్సి న అత్యవసర పరిస్థితులు నెలకొన్నాయని ప్రముఖ సామాజిక వేత్త, కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్ అన్నారు. అన్ని గ్రంథాల కన్నా రాజ్యాంగం గొప్పదన్నారు. రాజ్యాంగాన్ని తమకు అనుకూలంగా మార్చుకునేందుకు కొన్ని శక్తులు కుట్ర పన్నుతున్నాయని, దీనిని సమాజంలో అందరూ ముక్తకంఠంతో ఎదిరించాల్సి న అవసరం ఉందన్నారు.

## విప్లవాత్మక లిఖిత గ్రంథం మన రాజ్యాంగం
### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
### ఘనంగా 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శంకర్, కాంగ్రెస్ నాయకులు

**షాద్‌నగర్, నవంబరు 26 (ప్రభాతవార్త)** : ఓ విప్లవాత్మకమైన లిఖిత గ్రంథం భారత రాజ్యాంగం అని రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఒక విప్లవాత్మక మైన లిఖిత గ్రంథమని, ప్రత్యామ్నాయ భావజాలంతో కూడిన దేశాభివృద్ధికి సంబంధించిన పత్రం అని కొనియాడారు. బాబాసాహెబ్ అంబేద్కర్ తన పూర్తి సమయాన్ని, మేధస్సును రాజ్యాంగ రచనపై కేంద్రీకరించి తన ఆరోగ్యాన్ని సైతం పణంగా పెట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొందుర్గు మండల పార్టీ అధ్యక్షుడు ఎ.కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, బాబర్ ఖాన్, రఘునాయక్, బసవేశ్వర్, అందె మోహన్, ముబారక్ అలీ ఖాన్, దంగు శ్రీనివాస్ యాదవ్, శ్రీను నాయక్, మల్లేష్, ప్రవీణ్, కమ్మదనం నవీన్, కుమారస్వామి గౌడ్,పాల్గొన్నారు.

## దీక్షా దివస్‌ను విజయవంతం చేయండి
## మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

**షాద్‌నగర్, నవంబరు 26 (ప్రభాతవార్త)** : బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఈ నెల 29న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా పార్టీ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి అధ్యక్షతన రంగారెడ్డి జిల్లా పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన ముందస్తు సన్నాహక సమావేశంలో అంజయ్య యాదవ్ పాల్గొని సన్నాహక సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, మహమూద్ అలీ, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి ఆలయంలో ప్రారంభమైన పూజలు

**షాద్‌నగర్, నవంబరు 26 (ప్రభాతవార్త)** : ఫరూఖ్‌నగర్ మండలం మొగిలి గిద్ద గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో పూజలు ప్రారంభమయ్యాయి. మహాగణపతి పూజ ప్రశనం, పంచగవ్య ప్రశనం, రక్షాబంధనం, కంకణ ధారణ కార్యక్రమాలను నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ఎన్‌టీవీ కోటి దిపోత్సవం ప్రధానార్చకులు శ్రీ రేవల్లి రాజుశర్మ ఆధ్వర్యంలో ఈ పూజలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## చౌదరిగూడ అభివృద్ధికి కట్టుబడి ఉన్నా: వీర్లపల్లి శంకర్
### రూ.5కోట్లు నిధుల అభివృద్ధి పనులకు భూమి పూజ



భవన నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**జిల్లెడుచౌదరిగూడ, నవంబరు26, (ప్రభాతవార్త):** షాద్‌నగర్ నియోజక వర్గంలోని అన్ని మండలాలకన్నా జిల్లెడు చౌదరిగూడ మండలానికి అధిక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మంగళవారం మండలంలోని ఆయా గ్రామాల్లో అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. జాకారంలో ఎస్సీ కమ్యూనిటి హాలుకు 6లక్షలు, 4లక్షలు అంతర్గత మురుగుకాలువ, 2కోట్లతో రీ బిటి, వేపకుచ్చతాండ బీటి రోడ్డుకు 70లక్షలు, కొత్తరామ్‌తాండ బీటి రోడ్డుకు కోటి 16లక్షలు, నంద్యాతాండ బీటి రోడ్డుకు కోటి 16లక్షలు, గంగ్యాతాండ బీటి రోడ్డుకు కోటి 45లక్షలు, ఎంపిడిఓ భవణానికి 75లక్షలు మంజూరు చేసి భూమిపూజ చేశారు. అదేవిదంగా షాదిఖాన, పాఠశాల అదనపుగది, సిసిరోడ్డు వంటి పనులకు భూమిపూజ చేశారు. అదేవిదంగ మహాత్మగాంధీ.ఆతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా చింతకుంటతాండ, జాకారం గ్రామాలలో ఇంకుడుగుంతలకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా చింతకుంటతాండ కార్మికులను ఆయన శాలువ ాలతో సత్కరించారు. చౌదరిగూడ పాఠశాలలో భూమిపూజ అనంతరం విద్యార్థు లతో పోటోలుదిగి వారిని ఉత్తేజపరిచారు. ప్రభుత్వ కార్యాక్రమాల్లో అధికారులందరు భాగస్వాములు కావాలంటు వారిని ప్రతి పూజ కార్యక్రమాల్లో ముందు వరుసలో ఉండమని సూచించారు. ఎంపిడిఓ భవనం భూమిపూజలో డీఈ శ్రీనివాస్, తహసీల్దారు జగదీశ్వర్, ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్‌లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## బస్ డిపోలో ప్రగతి చక్ర పురస్కారాలు



పురస్కారాలను అందుకున్న మేడ్చల్ బస్ డిపో డ్రైవర్లు, కండక్టర్‌లు

**మేడ్చల్, నవంబరు 26. ప్రభాతవార్త :** మేడ్చల్ డిపోలో అక్టోబర్ నెలలో అత్యధిక ఇంధన పొదుపు సాధించిన డ్రైవర్లు, అత్యధిక ఇన్సెంటీవ్ సాధించినకండక్టర్లు,బ్రేక్‌డౌన్‌లేకుండా బస్సుల నిర్వహణ చేసిన మెకానిక్‌లు, శ్రమిక్‌లకు ప్రగతి చక్ర పురస్కారాలు అందించారు. వారిని డిపో మేనేజర్ సుధాకర్ శాలువాతో సత్కరించి ప్రసంశ పత్రాలను అంద జేశారు. కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ రామారావు, అసిస్టెంట్ ఇంజనీర్‌స్నేహలత,సూపరెండెంట్ సత్యనారాయణ,సిబ్బంది పాల్గొన్నారు.

## వేలం పాటలో వాహనాల విక్రయం

**మేడ్చల్, నవంబర్ 26. ప్రభాతవార్త :** వివిద కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను మేడ్చల్ ఎక్సైజ్ పోలీసులు మంగళవారం వేలం వేయగా 16 వాహనాలను పలువురు వేలం పాటలో కొనుగోలు చేశారు. 16 వాహనాలకు రూ. 5,25,843లకు పలువురు వేలం పాట పాడి కైవసం చేసుకున్నారని మేడ్చల్ ఎక్సైజ్ సీఐ నవనీత తెలిపారు. పాట పాడిన సొమ్ముతో పాటు అదనంగా 18 శాతం జీఎస్‌టీని చెల్లించారని చెప్పారు. మిగిలిన వాహనాలను మరోసారి వేలం వేస్తామని తెలిపారు.

## అంబేద్కర్ వైపు కన్నెత్తి చూడక పోవడం బాధాకరం



మేడ్చల్‌లోని అంబేద్కర్ విగ్రహనికి పూలమాల సమర్పిస్తున్న లక్ష్మణ్‌చారి

**మేడ్చల్, నవంబర్ 26. ప్రభాతవార్త :** రాజ్యాంగ దినోత్సవం రోజు రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వైపు మేడ్చల్ ప్రజా ప్రతినిధులు, నాయకులు కన్నెత్తి చూడకపోవడం బాధాకరణమని మేడ్చల్ పట్టణ కాంగ్రెస్ యువజన మాజీ అధ్యక్షుడు లక్ష్మణ్ ఆవేదన వ్యక్తం చేశాడు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మేడ్చల్ పట్టణంలోని అండేద్కర్ విగ్రహనికి ఆయన పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు అని వాట్సాప్‌లో, ఫేస్‌బుక్‌లో,సోషల్ మిడియాలో పోస్టులు పెట్టి చేతులు దులుపుకుంటున్నారని ఆరోపించాడు. కాని రాజ్యాంగాన్ని అందించిన ఆ మహనీయుడి విగ్రహన్ని శుభ్రం చేయకపోగా కనీసం అటు వైపు కన్నెత్తి చూడకపోవడం భాదాకరంగా ఉందని అన్నారు. ఫలాలు అనుభవించాలని కాని బాధ్యత లేకపోవడమే కలిచివేస్తుందని ఆదేవన వ్యక్తం చేశాడు.

